
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 9, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## మరింత మెరుగ్గా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ



16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

# ఆశలపల్లకిలో..

# లోకల్ ఎన్నికలు..




2 లో..

ముందు ప్రాదేశికాలా..? పంచాయితీలా..?

గ్రామాల్లో మొదలైన సందడి..

స్థానిక ఎన్నికలపై.. అధికార పార్టీ గురి..

ఈ ఒక్కసారి అవకాశం నాకు ఇవ్వు...

గ్రామాలలో బుజ్జగింపులు..

ఎన్నికల అనంతరం అయిన ఇండ్లు ఇస్తారా...?

రేషన్ కార్డులు వస్తాయా..?

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొద్ది రోజుల్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం లోలోపల అత్యంత పకడ్బందిగా కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే ఎన్నికల ఏర్పాట్లు పూర్తికాగా, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడ లేని విధంగా వ్యయ, ప్రయాసాలకు ఓర్చి, సామాజిక, ఆర్థిక, ఉపాది, విద్య, రాజకీయ, కుల సర్వే, సమగ్ర కుటుంబ సర్వే ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసింది. ఈ సర్వేతో రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల కుల సంఖ్య శాతం రెట్టింపు కావడంతో, రిజర్వేషన్ల కేటాయింపులో 50 శాతం మించకుండా, భారత రాజ్యాంగ ఎన్నికల నియమావళికి కట్టుబడి నిపుణుల కమిటీతో రిజర్వేషన్ల శాతంపై దృష్టి సారించింది. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు స్థానిక సంస్థల ఎన్నికలపై సిఎల్పి సమావేశంలో చర్చించిన కీలక అంశాలను జారీ చేసారు. దీనితో గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైపోయింది.

కులగణనలో బీసీల జనాభాను తగ్గించడం పెద్ద కుట్ర

బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఎమ్మెల్సీ మ్యాచ్ ఫిక్సింగ్

కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలి?

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

2 లో..




## బీసీ జాబితాల ముస్లింలను చేర్చడం

# పెను ప్రమాదం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడంవల్ల భవిష్యత్తులో తెలంగాణలోని బీసీలో పోటీ చేసే స్థానాల్లో హిందూ సమాజం గెలిచే పరిస్థితి ఉండబోదన్నారు.



## వంతెన నిర్మాణంలో

# రెండేళ్లుగా నిర్లక్ష్యం

**కొనరావుపేట, ప్రభాతవార్త.** గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా వ్యవస్థ కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పెంటివాగుపై చేపట్టిన పై వంతెన నిర్మాణ పనులు రెండేళ్లుగా సాగుతూనే ఉన్నాయి. రెండు అడుగులు ముందుకు... మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారాయి. గుత్తేదారు స్లాబ్ వరకు పనులు చేపట్టి ఆపేశారు. సకాలంలో చేయకపోతే వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోయి మళ్లీ తిప్పలు తప్పవు. కొనరావుపేట మండలం కొండాపూర్-వెంకట్రావుపేట గ్రామాల మధ్య పెంటి వాగు మూడేళ్ల క్రితం భారీగా కురిసిన వర్షాల కారణంగా వరద తాకిడికి పైపులైను పూర్తిగాకోతకు గురైంది. ప్రభుత్వం సమస్య శాశ్వత పరిష్కారానికి మూడేళ్ల క్రితం పంచాయతీ రాజ్ శాఖ నిధులు రూ.5కోట్లు మంజూరు చేసింది.

16లో..



# ఆశలపల్లకిలో.. లోకల్ ఎన్నికలు..



మొదటి పేజి తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 14నెలలు కావస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతు ఆత్మీయ భరోసా, సంపూర్ణ రైతు రుణమాఫీ, రేషన్ కార్డుల జారీ, కొత్త పెన్షన్ల జారీపై ఇంక పూర్తి స్థాయిలో అన్ని వర్గాల ప్రజల్లో అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో దరి చేరకపోవడంతో, రేపు జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సందడిలో ఓటర్ దేవుళ్లు.. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆశలపల్లకిలో.. లోకల్ ఎన్నికల సమరానికి సిద్దం అవుతున్నారు. అనుకున్న ప్రకారంగా రాష్ట్రంలో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల కమీషన్ ప్రాదేశిక ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తారా..? లేక మొదట గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తారా..? అన్న అంశాలపై గ్రామాలలో తీవ్రస్థాయిలో రాజకీయ పార్టీల నేతలు రాజకీయ విశ్లేషకులు, ఓటర్లు తర్జన, భర్జనల మధ్య చర్చోపచర్చలు జరుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తుల మేరకు ఈ నెల 11న కలెక్టర్లతో ఎన్నికల కమీషన్ బేటి కానున్నట్లు తెలుస్తుంది. మార్చి నెలలో ఇంటర్మీడియట్, ఆ తదుపరి 10వ తరగతి పరీక్షలు జరుగనున్న దృష్ట్యా, మార్చి మొదటి వారానికల్ల పూర్తి స్థాయిలో ఎన్నికలు నిర్వహించాలని అధికార యంత్రాంగం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు తెలుస్తుంది. దీనితో రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం మొదట ప్రాదేశిక ఎన్నికలు ఎంపిటిసి, జెడ్పిటిసిలకు నిర్వహించి, ఆ తదుపరి గ్రామ పంచాయితీలకు 2019 పంచాయితీ ఎన్నికల మాదిరిగా మూడు విడుతల్లో కాకుండా రెండు విడుతల్లోనే ఎన్నికలు పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం సన్నద్దం అవుతున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 16వ తేది లోపు ప్రాదేశిక ఎన్నికలకు అయిన.. పంచాయితీ ఎన్నికలకైన రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుండి నోటిఫికేషన్ జారీ కానున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### స్థానిక ఎన్నికలపై.. అధికార పార్టీ గురి..

కొద్ది రోజుల్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు కీలకమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విజయం సాదించామని, అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడానికి గ్రామసభల్లో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన వారందరికి, అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని ప్రజల్లోకి వెళ్లి, అత్యధిక గ్రామపంచాయితీలను ఏకగ్రీవంగా అయ్యే బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలే తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఆధేశించినట్లు తెలుస్తుంది. గ్రామాల్లో ప్రజలకు హామీలు అమలు చేస్తూ ముందుకు సాగాలని, సీసీ రోడ్ల నిర్మాణాలు, ఆలయ నిర్మాణ అనుమతులకు, నిధుల మంజూరుకు మంత్రుల అనుమతి కోరాలని తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు జరిపేందుకు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

### అశలపల్లకిలో.. ఊరేగనున్న ఓటర్లు..

రేపు జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ నేతలు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ఎన్నికల కోడ్ అడ్డురావడం వల్ల ఆగిపోయాయని, ఎన్నికల అనంతరం అర్హులైన వారందరికి అమలు చేస్తామని హామీలు గుప్పిస్తుండడంతో, గ్రామాలలో ఓటర్ దేవుళ్ల గాలిలో దీపంలా ఊగిసలాడుతున్నారు. ఆనాడు అప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి, ఇదిగో ఇస్తున్నామంటూ.. అదిగో ఇస్తున్నామంటూ.. సినిమాలో కోడిని వేలాడదీసి చూస్తూ భోజనం చేసినట్లుగా అప్పుడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశలు చూపించి, మోచేతులు నాకించారు. ఇప్పుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14మాసాలు అవుతున్న అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోవడమే కాక, వాటి కోసం ఒక్కొక్క కుటుంబం ఇప్పటికే పలుమార్లు దరఖాస్తు పెట్టుకుంది. జిరాక్స్ సెంటర్‌లలో కాగితాల ఖర్చు అవుతుందే తప్ప.. గరీబోళ్లకు సంక్షేమ పథకాలు దక్కిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదు. ఈ ఎన్నికల అనంతరం అయిన ఇండ్లు ఇస్తారా...? రేషన్ కార్డులు వస్తాయా..?

రైతు ఆత్మీయ భరోసా వస్తుందా..? అన్న ఆశాలతో గ్రామాలలో ప్రజలు వెనుక, ముందు ఆలోచిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగేండ్లు ఉంటుంది. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులకు ఓట్లేసి గెలిపిస్తే.. వెనుకనో.. ముందో.. ఎదో ఒక పథకం రాకపోతుందా..? అంటూ అశల పల్లకిలో ఓటర్లు ఊరేగుతున్నారు. ఇది ఇలా ఉండగా, భారతీయ రాష్ట్ర సమతి

(బిఆర్ఎస్), భారతీయ జనతా పార్టీ (బిజెపి) పార్టీలకు చెందిన నాయకులు మా పొరాటాల ద్వారానే అధికార పార్టీ కళ్లు తెరుస్తుంది. గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించేందుకు పొరాటాలతో ముందుకు సాగుతున్నామని, మా పార్టీల అభ్యర్థులను గెలిపించండి అంటూ ప్రజలకు భరోసా కల్పించబోతున్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్నవారితో రానున్న కాలంలో పథకాలు అమలు అవుతాయా..? ఇంత కాలం చేసిన పొరాటాలే, రేపు మరో నాలుగేళ్లు చేస్తే వస్తాయా...? అన్న మీమాంసలో గ్రామాలలో ప్రజలు డొలయమానంలో ఊగిసలాడుతున్నారు.

### అన్న.. దండం పెడుతా.. ఈ ఒక్కసారి అవకాశం నాకు ఇవ్వు...

### గ్రామాలలో బుజ్జగింపులు..

స్థానిక సంస్థల ఎన్నికలకు వారం రోజుల్లో నగారా మోగబోతుండడంతో, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో తాజా మాజీలు, పాత మాజీలు, ఉడుకు రక్తంతో ఉన్న నేటి యువతి, యువకులు, విద్యావంతులు స్థానిక ఎన్నికలపై ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. మొన్నటి వరకు సర్పంచ్‌గిరి, ఎంపిటిసిలుగా, జెడ్పిటిసిలుగా పదవులు అనుభవించిన వారిని కొత్త తరం నేతలు అన్న.. మీకు దండం పెడుతా.. ఇంతకాలం మీకు భజన చేసినం.. మీ బ్యానర్లు కట్టినం.. మీ కరపత్రాలు పంచినం.. ప్రజల చేత మీకు ఓట్లు వేయించినం.. ఈ ఒక్కసారి మా యువతకు అవకాశం ఇవ్వాలంటూ గ్రామాలలో విద్యావంతులైన యువతి, యువకులు, తాజా మాజీలను బుజ్జగిస్తూ దావత్‌లతో చర్చోపర్చలు జరుపుతున్నారు. నాకు సర్పంచ్ అవకాశం ఇవ్వు..? అన్న మీరు ఎంపిటిసిగా చేయండి మిమ్మల్ని ఎంపిపిని చేస్తాం... ? లేదా జెడ్పిటిసిగా పోటీ చేయండి నీకోసం కొంత డబ్బు ఖర్చు పెడుతా..? గ్రామ సర్పంచ్‌గా మాకు అవకాశం ఇవ్వండి.. అంటూ కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో, బుజ్జగింపులు, దావత్‌లు ముమ్మరం అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తే.. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తప్పనిసరి పరిస్థితులలో బిసిలను తలపై ఎత్తుకోవల్సిందే. 2019 నుండి ఐదు సంవత్సరాల పాటు జరిగిన స్థానిక సంస్థల పాలనను ప్రజలు అంచనాలు వేస్తున్నారు. ఈ నాయకుడు మనకు అవసరమా..? ఎంత సంపాదించుకున్నాడు. మన గ్రామం పేరు చెప్పి.. జరిగిన అనేక ఎన్నికలలో ఎంత సొమ్ము తెచ్చుకున్నాడు.. ఎంత మద్యం తెచ్చుకున్నాడు.. ? ఆ నాయకుని వల్ల మన గ్రామానికి మేలు జరిగిందా..? కీడు జరిగిందా..? ఈ నేత అవసరమా... ఇక వారి సేవలు మనకు చాలా.. అనే కోణంలో గ్రామాలలో ఓటర్లు ఇప్పటికే బాహటంగా రచ్చబండ వద్ద, గ్రామపంచాయితీల వద్ద చర్చలు దూసుకుపోతున్నాయి. ఈ స్థానిక సంస్థల ఆశల పల్లకిలో ఓటర్లు ఏ మేరకు గ్రామాల అభివృద్ధికి పట్టం కడుతారో.. ? కులం అంటూ.. మతం అంటూ మన వాడ అంటూ.. డబ్బులు ఎగజల్లిన వారికే పట్టం కడుతారా..? వేచి చూడాల్సిందే.

# బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం పెను ప్రమాదం



గతంలో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంతో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారన్నారు. ఒకవైపు కుల గణన సర్వేలో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి దెబ్బతీస్తున్నారు. ఇంకోవైపు బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి యావత్ హిందూ సమాజాన్నే దెబ్బతీసే ఘోరమైన కుట్ర జరుగుతోందన్నారు. ఇంత అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాలు ఎందుకు స్పందించడం లేదు? వాళ్ల నోళ్లు ఎందుకు మూతపడ్డాయి? అని మండిపడ్డారు. మేధావులు, పట్టభద్రులు ఈ విషయంలో మోనంగా ఉండటం సమాజానికే అరిష్టమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మోసకారి కాంగ్రెస్ కు ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డును బహుమతిగా ఇచ్చి తగిన బుద్ది చెప్పారని ఎద్దేవా చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని రాంనగర్ చౌరస్తా నుండి గీతాభవన్ చౌరస్తా వరకు పట్టభద్రుల సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు భారీ ఎత్తున యువకులు, ఉద్యోగులు, బీజేపీ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ యాత్రకు బండి సంజయ్ తోపాటు మెదక్, ఆదిలాబాద్ ఎంపీలు రఘునందన్ రావు, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకరమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఉమ్మడి మెదక్‌నిజామాబాద్ ఆదిలాబాద్‌కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అధ్యక్షుడు గంగడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టోను బండి సంజయ్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు...

ఢిల్లీలో కాంగ్రెస్ కు ఏం మిగిలింది, ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కు ఇచ్చింది గాడిద గుడ్డు అని అన్నారు. ఇక్కడ కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చేది గాడిద గుడ్డే అని తెలిపారు. నిరుద్యోగ భ్రుతి 4 వేల రూపాయలిస్తామన్నారు. 14 నెలలైంది, ఈ లెక్కన ప్రతి నిరుద్యోగికి 56 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఒక్కరికైనా నయాపైసా ఇచ్చారా? ఏమిచ్చారు అని ప్రశ్నించారు.

ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని హామీ ఇచ్చారన్నరు. డిగ్రీ పూర్తి చేస్తే 50 వేలు, పీజీ చేస్తే లక్ష రూపాయలిస్తామన్నారు, నయాపైసా సాయం చేశారా? ఈ లెక్కన ప్రతి విద్యార్థికి 5 లక్షల రూపాయల బాకీ పడ్డరు. కానీ ఏమిచ్చారు అని ప్రశ్నించారు...18 సంవత్సరాలు చదివిని ప్రతి యువతికి స్కూటీ ఇస్తామన్నారు, విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు కానీ చేయలేదన్నారు. బీఆర్ఎస్ మాదిరిగానే 7 శాతం నిధులు దాటలేదు, మాట తప్పిన కాంగ్రెస్ కు పట్టభద్రులు, టీచర్లు ఇవ్వాల్సింది కూడా గాడిద గుడ్డే అన్నారు.

కేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి కూడా ఐరన్ లెగ్, వారు ఎక్కడ ఏ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం చేసినా ఆ రాష్ట్రాల్లో ఆ పార్టీలు మటాష్ అవుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తే.. అక్కడ కాంగ్రెస్ పార్టీ మటాష్ అయ్యిందన్నరు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓట్లేస్తే మీ ప్రమోషన్ల గురించి, డీఏల గురించి, నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడే వారుండరు, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ దే అని తెలిపారు. ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులు అల్లాడుతున్నరన్నారు. కాలేజీల యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు మూసుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. డబ్బులిస్తామని టోకెన్లు ఇచ్చి కూడా నయాపైసా చెల్లించకుండా విద్యార్థుల, కాలేజీల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని అన్నారు.. ఓటు హక్కు లేని రైతులు, మహిళలు కూడా కాంగ్రెస్ ను ఓడించి బీజేపీని గెలిపించాలని కోరుకుంటున్నారన్నారు.

నిరుద్యోగ సమస్యపై గల్లీగల్లీలో పోరాడింది బీజేపీ అని అన్నారు. పీఆర్సీ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన కొట్లాడింది బిజెపి అన్నారు. కానీ పొరపాటున గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేయడంతో గాడిద గుడ్డు తప్ప మీకేం మిగిలిందన్నారు. కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలంటే అమూల్యమైన ఓటును బీజేపీ అభ్యర్థులకు ఓటేయాలన్నారు.

మోదీ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదన్నారు. ఇచ్చిన మాట మేరకు 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నం. 12.75 లక్షల రూపాయల పన్ను మినహాయింపు ఇచ్చిందన్నారు.

మేధావులారా, మీ తీర్పు కోసం యావత్ దేశం ఎదురు చూస్తోందన్నరు. మేధావులు తప్పు చేస్తే సమాజానికి తీరని నష్టం, దయచేసి మాట ఇచ్చిన తప్పిన కాంగ్రెస్ ను ఓడించండి. బీజేపీని గెలిపించండన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అభ్యర్థే లేరు, ఎందుకో తెలుసా? కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందన్నారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు.



# జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభించిన కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం మహిళ, పిల్లల, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు జిల్లా స్థాయి బాలికల ఆటల పోటీలు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జగిత్యాల ఆ జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో, మండల స్థాయి క్రీడలలో గెలిచిన బాలికలకు జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంబించారు . బాలికలు కేవలం చదువుల్లో కాకుండా క్రీడల్లో చురుగ్గా పాల్గొని చదువుల్లో మాదిరిగా క్రీడల్లో కూడా మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ ఆటల్లో గెలిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ) శ్రీ . గౌతం రెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగంది. గెలుపొందిన వారి వివరాలు కబడ్డీ మొదటి బహుమతి మల్యాల , ద్వితీయ బహుమతి బుగ్గారం . వాలి బాల్ మొదటి బహుమతి మల్యాల్ ద్వితీయ బహుమతి మేడిపల్లి .కో – కో మొదటి బహుమతి మేడిపల్లి ద్వితీయ బహుమతి మల్యాల్ పరుగు పందెం మొదటి బహుమతి కే మనుస్మిత మల్యాల్ ద్వితీయ బహుమతి పి. సాహిత్య జగిత్యాల . లాంగ్ జంప్ మొదటి బహుమతి జే. హిమజ ఇబ్రహింపట్నం, రెండవ బహుమతి శివాని , సారంగాపూర్ .జవేలిన్ త్రో మొదటి బహుమతి అయేషా రాయికల్, భవాని మేడిపల్లి . ఓవరాల్ ఛాంపియన్ మల్యాల నిలిచింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ) శ్రీ . గౌతం రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే. ప్రమోద్, జిల్లా విద్యాధికారి కే. రాము , ఐ సి డి ఎస్ సి డి పి వోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు .

## దేశానికి దిక్సూచిగా తెలంగాణలో కుల గణన

గ్రంధాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



భారతదేశానికి దిక్సూచిగా తెలంగాణలలో కుల గణన చేపట్టడం తెలంగాణ యావత్ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు అంతట అన్నయ్య గౌడ్ అన్నారు. శనివారం ఆయన నివాసంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీ గిరి శ్రీనివాస్ తో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి కులగనన చేపట్టి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 33 శాతం ఉన్న రిజర్వేషన్ ను 10 శాతం తగ్గించి 23 శాతం చేసిందని, ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు నోరు ఉందని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ప్రజలు ఎవరు నమ్మే స్థితిలో లేరన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలను ఆనగదొక్కి ఇప్పుడు కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. బీసీలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ చేయడం ఎంతో గొప్పదని, మాదిగ ,మాల ఉపకులాల అందరికీ న్యాయం చేశారని సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటులో బీసీలకు జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో రిజర్వేషన్ ను బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దున్నపోతుల రాజయ్య, ఎండి రఫీక్, గాదాసు రవి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాత వార్త :



సారంగాపూర్ మండలం లో ని పోచంపేట గ్రామానికి చెందిన నాయకులు కొంగరీ లింగారెడ్డి తల్లి జగ్గవ్వ,గురునాథం రామన్న తల్లి లచ్చవ్వ అనారోగ్యం తో మరణించగా ఆయా కుటుంబ సభ్యులను శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు వెంట నాయకులు గురునాథం మల్లారెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, సుధాకర్ రావు, లక్ష్మిరాజాం, మర్రిపెల్లి రాజేశం, గోపాలకిషన్, ఏనుగుల మల్లేష్,తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయునిపై పోక్సో కేసు నమోదు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం లోని ఒక ప్రైవేట్ స్కూల్లో గల ప్రైవేటు ఉపాధ్యాయుడు స్టూడెంట్ తో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు గాను ఆమె తల్లి పిర్యాదు మేరకు అతనిపై పోక్సో కేసు నమోదు చేయడం జరిగిందని జగిత్యాల రూరల్ పోలీస్ తెలిపారు

## శాంతిభద్రతలే ధ్యేయంగా విధులు నిర్వహించాలి

గోదావరిఖని ఎసిపి మడత రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:




శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ 1 ఇంద్రసేనా రెడ్డి, ఇన్‌స్పెక్టర్ 2 రవీందర్‌లతో కలిసి పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారుల యొక్క విధులు, బాధ్యతలు, పోలీస్ స్టేషన్‌లోని కేసులపై, దర్యాప్తు ప్రక్రియపై అవగాహన కల్పించారు. డయల్ 100, సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు చైతన్య పరిచేందుకు వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిబ్బంది వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకుని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నీటి సరఫరా పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త ఎలిగేడు:



వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భాస్కరరావు అన్నారు శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని మంచినీటి బావులను పరిశీలించారు మిషన్ భగీరథ పైప్ లైన్లు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు చేతి పంపులు రిపేర్లు ఉంటే వెంటనే చేయించి మంచినీటి సౌకర్యం కల్పించాలని సూచించారు వీరి వెంట ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్ గ్రిడ్ఏఈ సూర్య తేజ పంచాయతీ కార్యదర్శి అంజలీలు పాల్గొన్నారు

## చెరకు రాజవీరు కుటుంబాన్ని పరామర్శించిన ఐకేపి, ఇతర సిబ్బంది

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ఓదెల మండల వార్త విలేకరి చెరకు శంకరయ్య తండ్రి రాజవీరు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం చెరుకు రాజవీరు భార్య లక్ష్మి కుమారులు శంకరయ్య శ్రీనివాస్ మహేష్ వీరస్వామి పృథ్వీరాజ్ లు ఐకెపి సిబ్బంది ఇతర సిబ్బంది వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ పవన్ కుమార్, భవాని, సీసీలు విజయ శ్రీనివాస్ , మల్లయ్య, కొమురయ్యలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

### అక్రమంగా మట్టి తరలించిన వ్యక్తికి జరిమానా

చందుర్తి జనవరి 8 ప్రభాత వార్త:

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో 132 సర్వే నెంబర్ లో అక్రమంగా మట్టి తరలించిన రైతు ఎడ్ల మల్లయ్య కు 11వేల రూపాయలు జరిమాన విధించినట్లు చందుర్తి డిప్యూటీ తాహాసిల్దార్ శ్రీలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు, ఏలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తుండగా జరిమానా విధించినట్లు వారు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

### గీత కార్మికుడు మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు దొంతరవేణి రాజారాం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుమారుడు దొంతరవేణి సాయికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం 5.30గంటలకు కల్లు గీయడానికి నిమ్మపల్లి శివారులోని తాళ్లకు వెళ్లాడని, సాయంత్రం 7గంటలు అయిన ఇంటికి రాకపోయే సరికి తన స్నేహితులతో కలిసి వెళ్లి వెతకగా, తన తండ్రి బైక్ వాగు ఒడ్డున ఉందని, కొంత ముందుకు వెళ్లి చూడగా, బొప్పన బుచ్చయ్య పొలంలోని తాటి చెత్తుకు మోకు తగలేసి ఉందని, కొంత దూరంలో ఒడ్డుపైన ముత్తాదు గుయ్యి, సెల్ ఫోన్ పెట్టి ఉండి ఒడ్డు కొందకు తన తండ్రి బోర్ల పడి ఉండగా, పైకి లేపి చూడగా స్పృహ కోల్పోయి ఉండి ముక్కులో నుంచి కొద్దిగా రక్త శ్రావమవుతుందని గమనించి వెంటనే సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మృతి చెందాడని తెలిపారని పేర్కొన్నారు. తన తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడని సాయికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు కొనరావుపేట పోలీసులు తెలిపారు.

### చిగురుమామిడిలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో వైన్ షాప్ వద్ద పర్మిట్ రూమ్ నడిపించే సావుల నాగార్జున్ అను వ్యక్తిని గ్రామానికి చెందిన గొర్రెంకల సంతోష్ అను యవకుడు కులం పేరుతో దూషించాడని నాగార్జున్ పోలీస్ స్టేషన్‌లో ఎసీ, ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా శనివారం రోజున రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ విచారణ జరిపారు. ఇందులో తిమ్మాపూర్ సీఐ స్వామి, ఎస్సై బండి రాజేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### నవాబ్ పేటలో చందల్ ఉత్సవం

రామగిరి ప్రభాతవార్త:



ఫీర్‌పహడ్ ఉర్స్ ఉత్సవాల్లో భాగంగా శనివారం నవాబ్ పేట గ్రామంలో చందల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హిందు ముస్లీంలు సమాఖ్యంగా నిర్వహించే ఉత్సవాలు గ్రామానికి చెందిన కట్ట శ్రీనివాస్ ఇంటి నుంచి ఈ చందల్ ఉత్సవ ఊరేగింపును ఫీర్ పహడ్ దర్గా వరకు నిర్వహించి అక్కడి మసీద్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు సహపంక్తి భోజనాలు చేశారు.

# కార్మికుల మూడవ మహాసభ విజయవంతం చేయాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**
కార్మికుల మూడో మహాసభను విజయవంతం



చేయాలని కోరుతూ స్థాని కఅంబేద్కర్ నగర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీ.ఎస్. బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రామిల్ల రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం డి. ముక్రం, ఏఐటీయూసీ జగిత్యాల టౌన్ ఇంచార్జ్ వెన్న మహేష్ లు మాట్లాడుతూ ఈ యొక్క సభకు తాపీ మేస్త్రి ప్లంబర్ ఎలక్ట్రిషన్ వడ్రంగి టైల్స్ మార్బల్స్ సెంట్రింగ్ పెయింటర్స్ సీలింగ్ కార్మికులు వడ్డెర బండ కొట్టేవాళ్ళు పునాది తీసేవాళ్లు పిఓపి వాళ్లు కూలి ఇటుక బట్టి కార్మికులు వెల్డింగ్ ట్రాక్టర్ డ్రైవర్స్ ఇసుక కూలీలు డెకరేషన్ సిమెంట్ ఐరన్ డిపోలో పనిచేసేవాళ్లు హమాలీలు కూలీలు ఇలా అనేక కార్మిక రంగంలో ఉన్నవారు బిల్డింగ్ కనెక్షన్ పనిచేయవారు పాల్గొని ఈ సభను విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎండి.అలీ, ఎండి. సమీర్, మాడిశెట్టి కిరణ్,సాంబార్ మహేష్, రాజేందర్, ధర్మయ్య, వెంకట్,హతిక్, సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు బొల్లె గంగాధర్, తెడ్డు కళ్యాణ్, చిట్యాల చంద్రయ్య, చిట్యాల పెద్ద గంగారం, శనిగారపు రవి, కన్నెపల్లి సాయిలు,ఓంకా రాందాస్ , చిట్యాల సుమన్, ఒరుగంటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు




## మజీద్ ఇన్చార్జిలతో సమావేశం

**కోరుట్ల టౌన్, ప్రభాత వార్త:**



పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో మసీదుల ఇన్చార్జిలతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ అందరి కూడా విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్లాపూర్ గ్రామంలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**
కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త యాదగిరి నవీన్ రావు, సవిత దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త యాదగిరి నవీన్ రావు, సవిత దంపతులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో " శ్రీ వెంకటేశ్వర సేవా సమితి " సంఘ సభ్యులు సేవా కార్యక్రమాలు చేశారు. విద్యార్థుల భక్తి పాటల నృత్య లు అలరించాయి. మరిగంటి శ్రీ వాత్సవ్ అర్చక బృందం పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినిపల్లి సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డ వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల



సత్యనారాయణ, కోరుట్ల కేశవ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దిలీప్ రావు, డాక్టర్ కేశవ్ రావు,. మరియు నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,,

## బయోమైనింగ్ విధానం పరిశీలన

**కోరుట్ల, ప్రభాతవార్త:**
కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కు సంబంధించిన డంపింగ్ యార్డులో



జరుగుతున్న "బయో మైనింగ్" ప్రక్రియ విధానాన్ని వరంగల్ రీజినల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమిషనర్ షాహిద్ మసూద్, వరంగల్ రీజియన్ కి సంబంధించిన ఎస్ఈ శ్రీనివాస రావు పరిశీలించారు. బయోమైనింగ్ జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి దానికి సంబంధించిన సలహాలు సూచనలు అందించారు. "బయో మైనింగ్" ప్రక్రియ విధానాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి కోరుట్ల పట్టణాన్ని డంపింగ్ యార్డ్ రహిత పట్టణంగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఎంఏ షాహిద్ మసూద్, వరంగల్ రీజియన్ శీ.ని శ్రీనివాస రావు, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, మున్సిపల్ ఏఈ లక్ష్మీ , ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్ జన్మదిన వేడుకలు

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎండి సయ్యద్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, ఎండి హైమద్, పెద్దిరెడ్డి స్వామి, ఉత్కం శంకర్, జగన్, కొత్తపల్లి అజయ్, ముదిగొండ మహేష్, ఉత్కం అజయ్ హైమద్, రాజు, తదితరులు పాల్గొన్నారు..

## బయోమైనింగ్ విధానం పరిశీలన

**కోరుట్ల, ప్రభాతవార్త:**
కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కు సంబంధించిన డంపింగ్ యార్డులో జరుగుతున్న "బయో మైనింగ్" ప్రక్రియ విధానాన్ని వరంగల్ రీజినల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమిషనర్ షాహిద్ మసూద్, వరంగల్ రీజియన్ కి సంబంధించిన ఎస్ఈ శ్రీనివాస రావు పరిశీలించారు. బయోమైనింగ్ జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి దానికి సంబంధించిన సలహాలు సూచనలు అందించారు. "బయో మైనింగ్" ప్రక్రియ విధానాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి కోరుట్ల పట్టణాన్ని డంపింగ్ యార్డ్ రహిత పట్టణంగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఎంఏ షాహిద్ మసూద్, వరంగల్ రీజియన్ శీ.ని శ్రీనివాస రావు, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, మున్సిపల్ ఏఈ లక్ష్మీ , ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో సంబురాలు

**కోరుట్ల, ప్రభాతవార్త:**



బీజేపీ డిల్లీ శాసనసభ ఫలితాలలో విజయఢంకా మోగించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రావడం ప్రధాని మోడీ కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, సుదవేణి మహేష్, కస్తూరి లక్ష్మీ నారాయణ,మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనంజయ్, మాజీ కౌన్సిలర్ లు, పెండెం గణేష్,నరేష్, ఎర్ర రాజేందర్, రాచమడుగు శ్రీనివాస్ మసం ప్రసాద్రావు, గుద్దేటి రాజేందర్, బెక్కం అశోక్, ఉరుమళ్ళ చరణ్, ఉరుమల నరేష్ తోట రాజేష్, తోట దుర్గాప్రసాద్, సాడిగా మహేష్, తైదల ప్రశాంత్, జక్కుల ప్రవీణ్, చింత కింది గోపాల్, ముల్క మునిరాజ్, వాసాల నవీన్, గిన్నెల శ్రీకాంత్, గిన్నెల అశోక్ సంకు రమేష్, వాసాల నవీన్, గోనె వినయ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని నీలకంఠేశ్వర మెడికల్ స్టోర్, ప్రథమ చికిత్స వైద్యుడు నల్ల మల్లేశం ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ వరంగల్ కంటి ఆసుపత్రి వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంటి వైద్య నిపుణులు డాక్టర్ శరత్ కుమార్ ఆధ్వర్యంలో బృందం దాదాపు 150 మంది కి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు ఉన్న వారికి అద్దాలను పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ ఉన్న పదిమందిని గుర్తించి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసేందుకు ముందుకు వచ్చారు.

## ఘనంగా లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పూజలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
జగిత్యాల పట్టణంలోని పూరని పెట్ లో గల శ్రీ శివ పంచయత్ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో మాఘ మాసంలో వచ్చు ఏకాదశిని భీష్మ ఏకాదశి అని అంటారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయంలో భక్తుల చే విశేష పూజలు చేశారు అందులో భాగంగా విష్ణుమూర్తికి ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు ఆధ్వర్యంలో ఒక లక్ష అయిదు కళాశాలతో అభిషేకం చేశారు తదుపరి పూజాదికాలు నిర్వహించారు విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు తదుపరి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమం లో ఆలయ సేవకులు , భక్తులు పాలుగోని విజయవంతం గా చేశారు విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు

## ఎన్‌సీసీ విద్యార్థులను సత్కరించిన ప్రిన్సిపాల్

***ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :***
హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఎన్సిసి ఆర్మీవింగ్, ఎయిర్ వింగ్ విభాగాలకు చెందిన ఎం.భావన, బి.నివేదిక, బి ప్రశాంత్, డి.దినేష్ విద్యార్థులు గత నెల 26వ తేదీన న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్కు హాజరయ్యారు. ఈసందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు ఎన్సిసి అని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఎన్సిసి విభాగాలలో చేరితే మంచి క్రమశిక్షణ అలవర్చుకోవచ్చని, ఎంతవరకు చదువుకున్నప్పటికీ క్రమశిక్షణ లేకపోతే జీవితంలో రాణించలేరని ఆమె అన్నారు.

# భక్తుల కొంగు బంగారం.. భక్త మార్కండేయ దేవాలయం

**నేటి నుంచి ఐదు రోజులు బ్రహ్మోత్సవాలు**

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని నడి బొడ్డున ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది. 49వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పద్మశాలి సేవా సంఘం, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. కాగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ మాత, శ్రీ భక్త మార్కండేయుడు, శ్రీ సీతారామంజనేయ స్వామి, శ్రీ దత్తాత్రేయుడు, శ్రీ గణపతి స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, కొలువై ఉన్నారు. నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కలు చెల్లించుకోవడంతో ఆలయం కిటకిటలాడుతూ ఉంటుంది. అయితే ఆదివారం 09 ఫిబ్రవరి 2025 నుంచి ఈ నెల



13వ తేదీ వరకు ఆలయంలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణ మధ్య బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు. మొదటి రోజు ఆదివారం రోజున ఉదయం 9.00 నిఖిలకు గణపతి, గౌరీ పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కంకణధారణ, ఋత్విక్ వర్ణనం, నవగ్రహ చతుషష్టి యోగిని, వాస్తుక్షేత్రపాలక, లింగతోభద్ర దేవతల స్థాపన, సాయంత్రం నుండి ధ్వజారోహణం, అంకురారోపణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణతో ప్రారంభమై సోమవారం ఉ"9:00ని"లకు స్థాపిత దేవతారాధన, అగ్ని ప్రతిష్ట, గణపతి హవనం, తీర్థప్రసాద వితరణ, మంగళవారం ఉ" 8:00 లకు స్థాపిత దేవతల పూజ, వేదమాత గాయత్రీ మాతకు పంచామృత అభిషేకం, స్థాపిత దేవత హవనం, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం సామూహిక లలిత సహస్రనామ పారాయణం, డోలోత్సవం, వేద సదస్సు, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, బుధవారం ఉ" 8:00 లకు స్థాపిత దేవతలకు రుద్రాభిషేకం, రుద్ర హవనం, మన్యుసూత్ర పారాయణం, పంచసుక్త హవనం, వసంతోత్సవం, మంగళహారతి, మంతపుష్పం, తీర్థప్రసాద వితరణ, గురువారం ఉ" 8:00 లకు స్థాపిత దేవతల పూజ, హవనం, బలిహరణం, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ, నాకబలి, ధ్వజారోహణం, కుంభోద్వాసన, దేవతాప్రొక్షణం, పల్లకి సేవ, ఏకంతసేవ, మహదాశిర్వచనం, ఆచార్య రుత్విక్ సన్మానం కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తుందని పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఐదు రోజుల పాటు వేడుకలు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు మేడిపెల్లి శ్రీనివాస్ శర్మ పాటు, శ్రీ తిగుళ్ల విష్ణు శర్మ, ఆంజనేయ శర్మ, ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల వేడుకలు నిర్వహించనున్నారు.

---

## నాటి జీవోలు కావాలా?
### -టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వద్ద లభ్యం

జగిత్యాల ప్రభాత వార్త :



ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో జారీ అయిన పలు ఉద్యోగుల ప్రయోజన జీవోలు జగిత్యాల జిల్లా కేంద్రంలో టీ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వద్ద లభ్యం అవుతున్నాయి.పలువురు వివిధ శాఖల్లో రిటైర్ అయిన,ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు ఎందరెందరో తమకు రావాల్సిన ప్రయోజనాల కోసం అధికారుల చుట్టూ తిరిగినా తగు ఉత్తర్వులు లేవనే సాకులతో తిరస్కరించారు.ఆ ఉత్తర్వుల జీవోలు హరి ఆశోక్ కుమార్ వద్ద పొంది ఆ జీవోల నకళ్ల తో చాలా మంది ప్రయోజనాలు పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్రములోనే కాక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగులు సైతం హరి ఆశోక్ కుమార్ వద్దకు వచ్చి వారికి అవసరమైన జీవో ల నకల్లు పొంది ప్రయోజనాలు పొందుతున్నారు.ఉమ్మడి రాష్ట్ర పాలనలో ప్రధాన దిన పత్రికల్లో హరి ఆశోక్ కుమార్ పంపిన జీవో ల వివరాలు ప్రచురితం అయ్యేవి.హరి ఆశోక్ కుమార్ అడ్రెస్ వెతికి పట్టు కొని ఎ జిల్లా వారయినప్పటికీ ఫలానా జీవో కావాలని ఉత్తరం రాస్తే వారి అడ్రస్ కు ఆ జీవోల నకల్లు హరి ఆశోక్ కుమార్ పంపుతున్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జీవోలు అన్నీ అంతర్జాలం లో నిక్షిప్తం చేస్తున్నారు.ఉమ్మడి రాష్ట్ర కాలం నాటి జీవో లు అవసరం అయితే ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది.ఈ పరిస్థితిలో హరి ఆశోక్ కుమార్ వద్ద లభ్యం అవుతున్న జీవో లు రిటైర్డ్,సర్వీసులో ఉన్న ఉద్యోగులకు ప్రయోజనాలు కల్గించేందుకు దోహదపడుతున్నాయి.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాత వార్త :

సారంగాపూర్ మండలంలో ని పోచంపేట గ్రామానికి చెందిన నాయకులు కొంగరి లింగారెడ్డి తల్లి జగ్గవ్వ,గురునాథం రామన్న తల్లి లచ్చవ్వ అనారోగ్యం తో మరణించగా ఆయా కుటుంబ సభ్యులను శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు వెంట నాయకులు గురునాథం మల్లారెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, సుధాకర్ రావు, లక్ష్మి రాజాం, మర్రిపెల్లి రాజేశం, గోపాలకిషన్, ఏనుగుల మల్లేష్,తదితరులు ఉన్నారు.



## ప్రైవేట్ స్కూల్ వ్యాన్ డ్రైవర్స్ పట్టణ అధ్యక్షులుగా శ్రీనివాస్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల ప్రైవేట్ స్కూల్ వ్యాన్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి రియాజ్ ఆదేశాల మేరకు జగిత్యాల వ్యాన్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికలు నిర్వహించారు.టౌన్ అధ్యక్షులుగా గోవర్ధన శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా అనిల్,సెక్రెటరీ మసీదు సుధాకర్,క్యాషియర్ వెంకటస్వామి, ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ బిరుదుల శ్రీనివాస్, నరేష్, వ్యాన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమణను కలిసిన పద్మశాలి సంఘ నాయకులు

జగిత్యాల టౌన్.ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన పద్మశాలి సంఘ సభ్యులు శనివారం ఎ్మెల్సీ ఎల్ రమణ ను ఆయన కార్యాలయంలో కలిసి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సంబారి చంద్రమోళి,ప్రధాన కార్యదర్శి రాజేషం సంఘ సభ్యులు మరియు బిరస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు,కుడిక్యాల సర్వేశ్వర్ ,కోరుకంటి రాము,కృష్ణారావు,గంగిపెల్లి శేఖర్,పెండెం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## జిల్లా సమీకృత కార్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

-ఉద్యోగులు, సిబ్బంది వివరాలు రికార్డు పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా సమీకృత కార్యాలయాల్లోని పలు శాఖల విభాగాల్లో కలెక్టర్ బి సత్యప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల కార్యాలయాల్లో ముందుగా హాజరు రిజిస్టర్లు పరిశీలించి ఉద్యోగులు సిబ్బంది వివరాలపై ఆరా తీశారు ప్రతి శాఖ యొక్క కార్యాలయాలను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు, సిబ్బంది నిత్యం పనివేళల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట, కలెక్టరేట్ పరిపాలన అధికారి హనుమంతరావు ,పాల్గొన్నారు.

## జాబితాపూర్ గ్రామంలో కుటుంబ పరామర్శ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాడిశెట్టి సూర్యప్రకాష్ తల్లి సుశీల ఇటీవల అనారోగ్యంతోని మరణించగా శనివారం రోజున ఎమ్మెల్సీ ఎల్ రమణ వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సతీష్ అంకం సతీష్ కందుల శేఖర్ బత్తుల రమేష్ చిత్తరి రాజిరెడ్డి పోనీశెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## డ్రైవర్‌కు ఆర్థిక సహాయం అందించిన తోటి డ్రైవర్లు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని ప్రైవేట్ స్కూల్ వ్యాన్ డ్రైవర్ రామ్ నారాయణ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు శనివారం అతనికి 3000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యాన్ డ్రైవర్స్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ గోవింద్ పల్లికీ చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉప్పరీ గంగయ్యా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు అరుణ్ వి హెచ్ పి,అక్షయ్ తదితరులు ఉన్నారు

# ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల మెట్‌పల్లిలో సంబరాలు

మెట్‌పల్లి – ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీ లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల మెట్పల్లి పట్టణ బిజెపి అధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో శనివారం టాపసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పాల్గొని మాట్లా డుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఢిల్లీలో ఘనవిజయం సాధించిందని, అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్య ర్థులను గెలిపించినందుకు ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ ప్రజలు ప్రజాస్వామ్య బద్ధమైన పాలనను కోరుకున్నారు అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు వద్దని నిశ్చయించుకున్నారని అన్నారు. అలాగే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రాతినిథ్యం వహించిన నియోజకవర్గంలో 14 వేల పై చిలుకు ఓట్లు సాధించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, గుంటుక సదాశివ్,వడ్డేపల్లి శ్రీనివాస్ దొనికెల నవీన్, బాయ్ లింగారెడ్డి ,సుంకేటి విజయ్ ,తోకల సత్యనారాయణ, మద్దెల లావణ్య ,సునీత ,కోయల్కర్ లింగేశ్వర్



కొల్లేపు శ్రీనివాస్ బోడ్ల నరేష్, కుడుకల రఘు ,లోలపు అనిల్, శ్రీకాంత్, నరసింహారెడ్డి, బిమనతి విజయ్, జెట్టి రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త: జిల్లా స్థాయి క్రీడా పోటీలను పట్టణంలో మినీ స్టేడియంలో శనివారం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్త య్య రెడ్డి ప్రారంభించారు. 11వ తెలంగాణ యూత్, అథ్లెటిక్స్ చాంపియన్షిప్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీల్లో 250 మంది క్రీడాకారులు పాల్గొనగా.. ఈ పోటీలో మెరిట్ సాధించిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు 25 మందిని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. చిన్నతనం నుండి విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని క్రీడల వలన స్నేహభావం ఏర్పడుతుందని ,గెలుపు ఓటము లను సమానత్వంగా తీసుకొని ముందుం డాలని కోరారు. డాక్టర్లు, ఇంజనీర్ ను చెయ్యాలని అనుకుం టున్నారు,క్రీడాకారులుగా తీర్చిదిద్దే, సంకల్పం ,ఇప్పటి నుండైనా రావాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోరారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలో విజయం సాధించిన క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. పోటీల్లో 1 లాంగ్ జంప్ 2షాట్ పుట్ 3 రన్నింగ్ 100 మీటర్లు 400 మీటర్లు 800 మీటర్లు 1500 మీటర్స్ ఈ పోటీలు అండర్ 14/16/18/20 బాల బాలికలు




యువతి యువకులకు జరిగినవి ఈనెల 18 ,19వ తేదీన హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి పోటీలు ఉంటా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు ఎడ్లపురం అంజయ్య మరిపల్లి కార్తీక్ . ఎస్ శ్రీలత సిహెచ్ రవళి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

### ఢిల్లీ గెలుపు పై మండల కేంద్రంలో బిజెపి సంబరాలు

కథలాపూర్ ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం కథలాపూర్ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు బద్రి సత్యం గాంధారి శ్రీనివాస్ కాసోజి ప్రతాప్ అల్లూరి బాపురెడ్డి పిడుగు ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలకు ప్రింటర్ అందజేసిన పూర్వ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామం ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి 2009-2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తిరుమలేష్, కళ్యాణ్ మిత్ర బృందం శనివారం ప్రాథమిక పాఠశాలకు 20 వేల విలువ గల ప్రింటర్ ను అందించారు. వారికి పాఠశాల తరుపున ప్రధానోపాధ్యా యులు అచ్చ విజయ భాస్కర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవా దములు తెలియజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులను సాల్వాతో ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

### బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్, వేముల కుర్తి గ్రామాల్లో ఇటీవల మరణించిన పలు బాధిత కుటుంబాలను కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ శనివారం పరామర్శించారు. కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జోగిరం వంశీ మంజూరైన రెండు లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును బాధితునికి ఎమ్మెల్యే అందజేశారు. ఆయనతోపాటు మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ సత్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సదర్మాటు భూములను పరిశీలించిన అధికారులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మెట్ పల్లి డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం తహసిల్దార్ ప్రసాద్ తో పాటు అధికారులు, రైతులు శనివారం సదర్మాటు భూసేకరణలో భాగంగా భూములను పరిశీలించారు. కోమటి కొండాపూర్ గోదావరి నది కుర్రు ప్రాంతానికి వెళ్లారు. గోదావరి ప్రాంతంలో నీళ్ల ఉండడంతో అధికారులు, రైతులు ట్రాక్టర్ పై ఆ ప్రాంతానికి వెళ్లారు. సర్వేనెంబర్ 339 లో ఉన్న 36.39 ఎకరాల భూమి జాయింట్ సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, సదర్ మార్ట్ డిఇ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ ఇసుక రవాణా

# రూటు మార్చినా వదలం

**- సిఐ నిరంజన్ రెడ్డి**

**- ఇసుక లారీ,ట్రాక్టర్ పట్టివేత**

మెట్‌పల్లి ప్రభాతవార్త:





అక్రమ ఇసుక రవాణా దారులు ఇసుకను జిల్లా సరిహద్దు దాటిం చడానికి గ్రామాల మీదుగా ఇసుక రవాణా చేసినా వదలమని, పట్టుకుని కేసులు నమోదు చేస్తామని మెట్పల్లి సిఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ ఆల్యాయ వద్ద శనివారం రెవెన్యూ అధికారులతో కలిసి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా.. లారీ నంబర్ టిఎస్ 16 యూఏ 0007 గల లారీని డ్రైవర్ ముత్యం, లారీ ఓనర్ సిద్దు అను వ్యక్తులు తన లారీలో అక్రమంగా, దొంగ తనంగా ఇసుకను మెట్లుపల్లి శివారులో నుండి ఆర్మూర్ వైపు వెల్తుండగా.. అట్టి లారీని పంచనామా రాసి, ఇసుక తో యుక్తంగా మెట్పల్లి పోలీస్ స్టేషన్లో రెవెన్యూ సిబ్బంది అప్పగించి రసీదు తీసుకొన్నారని , రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ ఓనర్ లపై తదుపరి చర్య నిమిత్తం కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ రాజునాయక్ తెలిపారు.అలాగే పట్టణంలోని బస్ డిపో వద్ద రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలిసి వాహనాలు తనిఖీ చేయుచుండగా.. అట్టి తనిఖీల్లో భాగంగా ట్రాక్టర్ లో అక్రమ ఇసుక తరలిస్తుండగా పట్టుకుని, డ్రైవర్ వికాస్ మారుతి , ఓనర్ సున్నపు సాగర్‌లపై ఎస్ఐ కేసు నమోదు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ అన్నారు.

### పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ట్రస్ట్‌చే భోజన సదుపాయం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మెట్టుపల్లి పట్టణాలలోని ప్రభుత్వ గ్రంథాలయంలో లో డీఎస్సీ మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు సిద్ధం అవుతున్న ఇతర గ్రామాల నుంచి వచ్చే నిరుద్యోగులకు ప్రతిరోజు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించడం జరిగింది గత 45 రోజుల నుండి వారు వారి సమయం వృధా కావద్దని ఉద్యోగానికి ప్రిపేర్ కావాలని భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ లైబ్రరీ ఇంచార్జ్ వసంత్ నరేష్ మనోజ్ సర్వంశీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా మహంకాళి బోనాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మహంకాళి అమ్మ బోనాలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో వైభవంగా జరిగాయి. రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ మహంకాళి అమ్మ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం అనంతరం అమ్మవారి బోనాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపుతో తరలి వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

## జగిత్యాల జిల్లాలో నేడు రేపు ఎమ్మెల్సీ కవిత పర్యటన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్సీ కవిఫిబ్రవరి 9, 10 తేదీలలో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 9న సాయంత్రం 5:30 గంటలకు కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకున్నానంతరం6:30 గంటలకు బీర్‌పూర్ గ్రామంలో లక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కానున్నారు7:30 గంటలకు బీఆర్ఎస్ నాయకుడు జక్కుల వెంకట్ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించనున్నారుఫిబ్రవరి 10 సోమవారం రోజుఉదయం 10 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం కానున్నారు.

## విద్యుత్ మోటార్ ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం తిప్పన్న పేట గ్రామశివారులో గల గచ్చు మాటు వాగు వద్ద బోగు సత్తయ్య అనే రైతుకు చెందిన వ్యవసాయ విద్యుత్ మోటార్ ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దొంగలు ఘటన పై బాధితుడు సత్తయ్య జగిత్యాల రూరల్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది గతం లో కూడా పలువురు రైతులకు చెందిన విద్యుత్ మోటార్లు చో కి గురైనట్లు రైతులు తెలిపారు.

## ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పూజలు

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**-అన్న ప్రసాదం నిర్వహణ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని పూరని పెట్ లో గల శ్రీ శివ పంచయత్ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో మాఘ మాసంలో వచ్చు ఏకాదశిని భీష్మ ఏకాదశి అని అంటారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయంలో భక్తుల చే విశేష పూజలు చేశారు అందులో భాగంగా విష్ణుమూర్తికి ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహా స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు ఆధ్వర్యంలో ఒక లక్ష అయిదు కళాశాలతో అభిషేకం చేశారు తదుపరి పూజాదికాలు నిర్వహించారు విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు తదుపరి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమం లో ఆలయ సేవకులు , భక్తులు పాలుగోని విజయవంతం గా చేశారు విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు

## బ్యాంక్ రుణాలు ఇప్పిస్తానని మోసం

**-బాధితుల వద్ద సుమారు 30కోట్లు వసూలు చేసినట్టు సమాచారం**

**-పోలీసులను ఆశ్రయించిన భాధితులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పీఎం ఈ వై పథకంలో వివిధ పథకాల కింద రుణాలు ఇప్పిస్తానని బాధితుల నుండి డిపాజిట్లు చేయించుకుని మోసం చేసిన ఘటన జగిత్యాలలో చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... మంచిర్యాల జిల్లా హాజీపూర్ కు చెందిన కొడిచర్ల వేణు అనే వ్యక్తి ప్రధాన మంత్రి ఉపాధి యోజన పథకం కింద రుణాలు ఇప్పిస్తాను మీరు నాదగ్గర అమౌంట్ డిపాజిట్ చేస్తే రుణాలు ఇస్తే పథకం ప్రాంభించుకోవచ్చుని అనంతరం సబ్సిడీ అమౌంట్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పి భాధితుల వద్ద కోట్లలో డబ్బులు వసూలు చేయగా ఎంతకు రుణాలు రాకపోవడంతో భాధితులు శనివారం జగిత్యాల టౌన్ పోలీసులను ఆశ్రయించారు...దీంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పెద్ద మొత్తంలో భాధితులున్నట్లు సమాచారం. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 30 కోట్ల వరకు వసులు చేసినట్లు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఇప్పటికి 20 లక్షలు వరకు వసూలు చేసినట్లు బాధితులు తెలిపారని ఇంకా బాధితుల వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ తెలిపారు.

## పాఠశాలల కోసం ఎకో ఫ్రెండ్లీ సబ్బు, హ్యాండ్ వాష్, డిష్ వాషింగ్ లిక్విడ్ తయారీపై వర్క్‌షాప్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

న్యూఢిల్లీలోని పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన పాఠశాల విద్యార్థుల కోసం స్థిరమైన జీవనశైలి



వర్క్‌షాప్‌ను శనివారం జగిత్యాల లో ప్రారంభించారు ఇందులో భాగంగా ఎకో ఫ్రెండ్లీ సబ్బు, హ్యాండ్ వాష్, డిష్ వాషింగ్ లిక్విడ్ తయారీపై జగిత్యాల జిల్లా లోని 50 పాఠశాలల నుండి 150 మంది విద్యార్థులు (8వ 9వ తరగతులు) మరియు 50 మంది ఉపాధ్యాయుల తో ఏర్పాటుచేసిన నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఎకో క్లబ్ లకు జిల్లా కేంద్రం లోని టీచర్స్ భవన్ లో వర్క్ షాప్ నిర్వహించారు. విద్యార్థులకు రాష్ట్ర ఎన్.జి.సి. కోఆర్డినేటర్ విద్యాసాగర్ పర్యవేక్షణ లో , కార్తీక్ లు ఇచ్చిన శిక్షణ లో విద్యార్థులు పాల్గొని , స్వయంగా తయారు చేసుకొని ఇంటికి తీసుకెళ్లారు.కార్యక్రమం లో విద్యార్థులను ఉద్దేశించి జిల్లా విద్యాధికారి కె రాము మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న ఎకో ఫ్రెండ్లీ సబ్బు , హ్యాండ్ వాష్ తయారు విధానాన్ని మీ మీ పాఠశాల ల మిగతా విద్యార్థులు నేర్పించి ,ఇంట్లో తెలియజేసి సురక్షితమని జీవనానికి బాటలు వేయాలని సూచించారు. జిల్లా ఎన్.జి. సి. కోఆర్డినేటర్ మచ్చ రాజశేఖర్ పర్యావరణ సమతుల్యతను , రసాయనాలు ప్రభావం లేని సబ్బులు ,హ్యాండ్ వాష్ లు వినియోగించుటకు ఈ శిక్షణ ను ఉపయోగించుకొని స్థిరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.కార్యక్రమం లో డి.సి.ఈ బి.సెక్రటరీ శ్రీ మురళి మనోహర చారి , ఏ సి. జి. ఈ శ్రీ రాజమోళి పాల్గొన్నారు.

## ఢిల్లీలో విజయం సాధించడం పట్ల గోధూరులో సంబరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఢిల్లీ ఎన్నికలలో భారతీయజనతాపార్టీ గెలుపొందడంతో గోధూర్ గ్రామంలో శనివారం బండిగోపాల్, బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగ సంబరాలు జరుపుకున్నారు. అవినీతీ పార్టీలను, కుంభకోణపార్టీలను, కులవాద మతవాద రాజకీయాలు చేసే పార్టీలను ఢిల్లీ ప్రజలు తిరస్కరించి జాతీయవాద, ప్రజాస్వామ్య అంత్యోదయ సిద్ధాంతం పాటించే భారతీయ జనతాపార్టీ ని నరేంద్ర మోడి నాయకత్వం లో భారీ మెజారిటీతో గెలుపొందడంపై ఘనంగ టపాసులు, బాణసంచా కాల్చి స్వీట్లపంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల ప్రధానకార్యదర్శి బండిగోపాల్, కార్యకర్తలు పశుల రాజేష్, పోన్నాని గంగారెడ్డి, రాదారపు రాజు, తైదపల్లి మల్లేష్, తేకులపల్లి రవితేజ, తైదపల్లి రాజు, బోనగిరి శ్రీధర్, సోమ శిరీష్, పూదరి నర్సయ్య, మేర విష్ణూ, అరిపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ క్రాఫ్ సర్వే

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



కేంద్ర ప్రభుత్వం పంటల సాగుపై చేపట్టిన డిజిటల్ క్రాఫ్ సర్వే మండలంలోని దాదాపు అన్ని క్లస్టర్ గ్రామాలలో ప్రారంభమైంది . పొత్తూరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి లలిత శనివారం కందికట్కూరు రెవిన్యూ గ్రామం రంగంపేటలో ప్రారంభించింది . గ్రామ పంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సర్వే నెంబర్ ను కేడస్ట్రయల్ మ్యాప్ ద్వారా డిజిటైజేషన్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు . ప్రతి సర్వే నెంబర్ నుండి 20 మీటర్ల దూరం లోపు మాత్రమే పంట నమోదు చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు . కందికట్కూరు రెవిన్యూ గ్రామం లో మొత్తం 2719 ఎకరాలలో డిజిటల్ క్రాప్ సర్వే కోసం 1800 ఎక రాలు కేటాయించారన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



తెలంగాణలో ఎప్పుడు సాధారణ ఎన్నికలు జరిగిన బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ పేర్కొన్నారు .శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దేశములో 19 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం నడుస్తుందని సూచించారు. అదనంగా ఢిల్లీ ప్రజలు ప్రభుత్వ ఏర్పాటుకు బిజెపికి పట్టం కట్టడం శుభ పరిణామము అన్నారు . స్పష్టమైన మెజారిటీ తో ఎమ్మెల్యే లను గెలిపించిన ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని చెప్పారు .ఏది ఏమైనా దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారంటే ఒక్క బిజెపి వల్ల సాధ్యమని జోష్యం చెప్పారు .

## బిజెపి నాయకుల సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయాన్ని సాధించడానికి హర్షిస్తూ బిజెపి నాయకులు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కార్యకర్తలు సీనియర్ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు సంతోష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు దేవేందర్ గౌడ్, నర్సింలు, సీనియర్ నాయకులు రాజు గౌడ్, బుచ్చిబాబు, బట్టు రాజు, మహేష్ యాదవ్, దేవేందర్ యాదవ్, దేవేందర్, నరేష్, బాలయ్య, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# చేతిపంపులు చేతికందేదెప్పుడు..? మొరంలో కూరుకుపోయిన చేతిపంపులు..!

రామగిరి ప్రభాతవార్త:





వేసేవి కాలం వచ్చిందంటే చాలు నీటి కష్టాలు ఇక మొదలైనట్టే.. కొన్ని ప్రాంతాల్లో అయితే అధికారుల పట్టింపు కరువు మూలంగా నీటి కష్టాలు ఎదురవుతుంటాయి. ఈ సందర్భమే నాగేపల్లి లో చోటుచేసుకుంది. మండలంలోని కల్వచర్ల నుండి లద్నాపూర్ వరకు గత కొంతకాలం నుండి రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొరం పోసి రోడ్డు ఎత్తును పెంచారు. దీంతో రోడ్డు కుడి పీట్ల ఎత్తుకు పెరగడంతో పక్కనే ఉన్నటువంటి చేతి పంపులు నీటి సౌకర్యానికి వీలు లేకుండా, చేతిపంపులను వాడ రాకుండా రోడ్డు కోసం వేసిన మొరంలో కూరుకుపోయాయి. నాగేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రెండు చేతిపంపులు, రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఒక పంపు నిరుపయోగంగా మారి ఉన్నాయి. ఈ విషయమై ఆర్ అండ్ బి అధికారులను, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను చేతి పంపులు చేతికి అందే విధంగా వాటి ఎత్తు పెంచి వినియోగంలోకి తీసుకురావాలని అడగగా మాకు సంబంధం లేదు, అది మా పని కాదంటూ ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్న సందర్భం మండలంలో చోటుచేసుకుంది. మంథని అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఇలాకాలో అధికారులు మాత్రం ప్రజల అవసరాలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేసేవి కాలం రానున్న సందర్భంలో చేతిపంపులను వినియోగంలోకి తీసుకొచ్చి ప్రజల అవసరాలను తీర్చాలని కోరుతున్నారు. చేతిపంపులు వినియోగంలోకి తేవడానికి చర్యలు తీసుకుంటాము ఎంపీడీవో రామగిరి ఈ విషయమై ఎంపీడీవోను వివరణ కోరగా ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్ సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో శైలజ రాణి తెలిపారు.



# ఆడపిల్లలు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆడపిల్లలు విద్యతో పాటు క్రీడలలో రాణించి ఉద్యోగాలు పొందాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బేటి పడవు భేటీ బచావో స్పోర్ట్స్ మీట్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం రోజున పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియం శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా కలెక్టర్ కి పూల మొక్క ఇచ్చి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భేటీ పడావో భేటీ బచావో అని కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆడ పిల్లలు చదువు తో పాటు ఉద్యోగాల్లో గాని చాలా ముందుకు రావడం జరిగిందని. కాకపోతే ఇంక 10 పూర్తీ చేసుకున్న సందర్భంగా ఇటువంటి కార్యమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందని. అలాగే చదువు పాటు క్రీడ రంగాలలో కూడా మంచి అవకాశాలు ఉన్నాయి అన్నారు. దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన పీవీ సింధు, సైనా నెహ్వాల్, నిఖతి జరీన్, అయిన దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని చదువు పాటు క్రీడలతోనీ ఆరోగ్యంగా ఫిట్నెస్ గా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా వెల్ఫేర్ అధికారి నరేష్, ఆర్డీవో మధు సుధను, జిల్లా విద్యాధికారి రామ్, ఎమ్మార్వో సంబంధిత అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమం స్వచ్ఛభారత్

## జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమమని ఇందులో సుమారు 140 కోట్ల మంది ప్రజలు భాగస్వాములవుతున్నారని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గౌతమ్ రెడ్డి అన్నారు. "స్వచ్ఛతాహి సేవ" కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం వాల్మీకి ఆవాసం సేవా భారతి లోని విద్యార్థులకు ఆరోగ్య కిట్లను, డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సమాజం కూడా పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. మనం అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఆరోగ్యం అత్యంత ప్రధానమని, మనం ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించడం ఒక్కటే మార్గమన్నారు. ఆవాస విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణతో పాటు మంచి ఆలోచన విధానంతో ముందుకు వెళ్తూ అనుకున్న లక్ష్యాలను సాధించి రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఐదు వస్తువులతో కూడిన ఆరోగ్య కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, జిల్లా బాలల సంరక్షణ అధికారి హరీష్, సి డబ్ల్యూ సి చైర్మన్ ధనలక్ష్మి, సభ్యులు శ్రీనివాస్, రాజ్ కుమార్, కరుణ శ్రీ ,విజయలక్ష్మి వాల్మీకి ఆవాస కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ మండలంలో నేడు ఎమ్మెల్సి కవిత, యల్.రమణ ల పర్యటన

బీర్పూర్ ప్రభాత వార్త:

బీర్పూర్ మండలంలో ఎమ్మెల్సీ కవిత, ఎల్. రమణ లు నేడు పర్యటించనున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలియజేశారు. ఫిబ్రవరి 9న ఆదివారం అనగా ఈరోజు సాయంత్రం 6:30 గంటలకు బీర్పూర్ గ్రామంలో లక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం కు హాజరు కానున్నారు అనంతరం 7:30 గంటలకు బీఆర్ఎస్వీ నాయకుడు జక్కుల వెంకట్ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించనున్నారని బీర్ పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు తెలియజేశారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు నల్లపోచమ్మ జాతరకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి జగిత్యాల పట్టణంలో శంకులపల్లి, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీకాలేజీ దగ్గర గల నల్ల పోచమ్మ బోనాల జాతరకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన జగిత్యాల పట్టణ మహేంద్ర మేదరి సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగుల రాజు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇక నుంచి రాంగ్ రూట్‌లో వెళ్తే శిక్ష తప్పదు

**- పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్**

**- రాంగ్ రూట్‌లో వెళ్తున్న 74 మంది వాహనాదారులకు జరిమానా**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




ఇక నుంచి రాంగ్ రూట్‌లో వెళ్తే శిక్ష తప్పదని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలో ప్రధాన రహదారులపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని, ఈ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని, మరికొందరు గాయల పాలవుతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా రాంగ్ రూట్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాంగ్ రూట్‌లో వెళ్తున్న 74 మంది వాహనదారులకు జరిమానాలు విధించారు. అనంతరం వారికి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని, దగ్గరే కదా.. రాంగ్ రూట్‌లో వెళ్దాం, ఏమీ కాదులే అని అనుకుంటున్నారా అని, అర్జంట్ పని ఉంది రాంగ్ రూట్‌లో ప్రయాణం చేయడం మీతో పాటు ఎదుటి వాహనదారులకు చాలా ప్రమాదం అని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు అన్నారు. గత జనవరి మాసంలో నెల రోజులు అవగాహన అన్ని వర్గాల ప్రజలకు కల్పించామని, పట్టణంలోని జంక్షన్‌లలో రాంగ్ రూట్‌లో వెళ్లరాదని ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేసి ప్రజలలో మార్పు రావటం లేదని, రేపటి నుండి ఎవర్కైనా రాంగ్ రూట్ ప్రయాణం చేస్తే భారీగా జరిమానాలు విధించడంతో పాటుగా వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, రాంగ్ రూట్ వెళ్లే వారి వలన సరైన మార్గంలో వెళ్లే వారికి ప్రమాదం ఉందని, కాబట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జే. సునీత

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల తహసిల్దార్ గా నూతన బాధ్యతలు చేపట్టిన జే సునీత ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన బి యాకన్న ను బదిలీపై పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేయగా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసిన సునీత ని ఓదెల తహసిల్దార్ గా బదిలీ చేయగా శనివారం నూతన బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన తహసిల్దార్ జె సునీతకు డిప్యూటీ తహసిల్దార్ బి శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ తోపాటు కార్యాలయం సిబ్బంది ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సునీత మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు

# కొత్తగట్టు శ్రీ మత్స్య గిరింద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**శంకరపట్నం, ప్రభావార్త**

ప్రతి ఏడాది మాఘ శుద్ధ పౌర్ణమితో జాతర ఉత్సవాలు ప్రారంభమై పది రోజుల పాటు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల లో భాగంగా శ్రీ మత్స్యగిరీంద్రుడికి భూదేవి, నీళదేవిలతో కళ్యాణం శనివారం దేవాలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శేషా మురళీధరచార్యులు, శేషం మాధవాచార్యులు వేద పండితుల మంత్రోత్సవాలతో ఘనంగా కళ్యాణం మహోత్సవం జరిగింది. ఈ ఉత్సవాలకు జిల్లాకు చెందిన ప్రజలే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు సౌకర్యాలను కల్పించారు. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ దేవాలయం ఈవో సుధాకర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి భక్తులు తదితరులు పాల్గొన్నారు







# బుడిగ జంగాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి.. చైర్మన్లను నియమించాలి..

### రాష్ట్ర బుడిగ జంగం, జన సంగం రాష్ట్ర అధ్యక్షులు వేణు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఎన్నో ఏళ్లుగా ఎస్సి వర్గీకరణకు అలుపెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు శనివారం బుడిగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేణు మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్లకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఎస్సి ఏకసభ్య కమీషన్ చైర్మన్‌కు, వారి బృందాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర క్యాబినేట్ తీర్మాణించిన మొదటి సమావేశంలో 15కులాలను ఒక శాతం రిజర్వేషన్ చేసారని, అందులో ఉన్న 15కులాలలో రెండు కులాలు ఆర్థికంగా, విద్య, ఉద్యోగపరంగా, ముందు వరుసలో ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. మొదటి విడుతలో ప్రతిపాదించిన 15కులాల నుండి రెండు కులాలను తొలగించి అన్ని రంగాలలో వెనుకబడిన కులాలైన దాసరి, ఒలియా దాసరి కులాలను చేర్చి వర్గీకరణ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉప కులాల కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, నేటికి ఏర్పాటు చేయలేదని ఆయన గుర్తు చేసారు. వెంటనే ఉప కులాల కార్పోరేషన్ కూడా ఏర్పాటు చేసి ఆర్థికంగా, విద్యపరంగా, ఉద్యోగపరంగా, ఉపాది పరంగా, రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకబడిన కేటగిరిలో ఉన్న 13కులాల్లో మేజర్ కులమైన బుడగ జంగాలకు చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర నాలుగు మూలల నుండి వివిధ పనుల విషయంలో హైద్రాబాద్‌కు వచ్చి రైల్వేస్టేషన్‌లో, బస్టాండ్‌లోని ఫ్లాట్‌ఫాంల పైన ఎన్నో రకాలుగా అవస్థలు పడుతున్న బేడ బుడిగ జంగాలకు వెంటనే హైద్రాబాద్‌లో వెయ్యి గజాల స్థలం ఇచ్చి కమిటీహాల్ ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికి బేడ బుడిగ జంగాలు 80శాతం పూరి గుడిసెలలో నివసిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 20శాతం బుడిగ జంగాలకు కేటాయించాలని బుడిగ



జంగాల రాష్ట్ర అధ్యక్షులు సరిపాటి వేణు ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో తెలంగాణ జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతామని వేణు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుడిగ జంగాల నేతలు తూర్పాటి లింగయ్య, పస్తం ఆంజనేయులు, డొక్కా రాజేష్, వానరశి రిగి వెంకటి, చింతల అంజి, వస్తం రమేష్, రమేష్, ఊపిది రమేష్, చిన్న గంగారం, రాజారాం, మహేందర్, తిరుపతి, శ్రీనివాస్, రాజయ్య, రాజు, మల్లయ్య, కుమార్, అనిల్, మధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అందుబాటులో సరిపడా యూరియా నిల్వలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. యాసంగి సీజన్‌లో సాగు విస్తీర్ణం, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని ప్రణాళికలు తయారు చేసి, సరఫరా కోసం అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు




చేపట్టామని అన్నారు. మార్క్ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత ఉందని వచ్చిన వార్త పూర్తిగా అవాస్తవమని, రైతులు యూరియా కొరకు బారులు తీయడం అనేది పెద్దపల్లి జిల్లాలో ఎక్కడా జరగడం లేదని, యూరియా అమ్మకాలు జరిగే ప్రక్రియలో భాగంగా ఈపాస్ మెషిన్‌లో రైతుల వేలి ముద్రలు తీసుకొని, తదుపరి కాప్ కౌంటర్‌లో నగదు చెల్లించి పక్కన వున్నా గోడౌన్‌లో యూరియా బస్తాను తోసుకోవడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయం ఎక్కడైనా లేనపుడు కొంత సమయం పట్టడం జరుగుతుందని అన్నారు. యాసంగి సీజన్‌లో అక్టోబర్ 1, 2024 నుండి ఫిబ్రవరి 8, 2025 వరకు 28,293 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇప్పటి వరకు 22 వేల 720 మెట్రిక్ టన్నులు అమ్మడం జరిగిందని, జిల్లాలో ప్రస్తుతం 5,573 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నాయని, ఫిబ్రవరి మార్చ్ నెలలో మరో 11,531 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు వస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతుల అవసరాలను సకాలంలో తీర్చేందుకు మార్క్ ఫెడ్ వద్ద 2,759 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. యూరియా సరఫరా అనేది నెల సప్లై ప్లాన్ ప్రకారం ప్రతి రోజు సరఫరా ఉంటుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# పట్టభద్రుల సంకల్ప యాత్రకు తరలి వెళ్లిన బిజెపి నేతలు..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

కరీంనగర్ పట్టణంలో నిర్వహించిన బిజెపి పట్టభద్రుల సంకల్పయాత్ర కు మానకొండూర్ బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీగా శనివారం తరలి వెళ్ళినారు. ఈ



సందర్భంగా మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి డాక్టర్. చిన్న మైల్ అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మార్క కొమురయ్య కు మద్దతుగా 400 మంది కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లినట్లు తెలిపారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య ను పట్టభద్రులు గెలిపించుకోవాలని రాజిరెడ్డి కోరారు. బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుర్రాల వెంకటరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ప్రవీణ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న మూడు ఇండ్లలో దొంగల హల్‌చల్

### రెండు బైక్‌లు కూడా చోరీ అయినట్లు సమాచారం

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండల కేంద్రంలో ఒకే రోజు మూడు ఇళ్ళలో దొంగలు హల్‌చల్ చేశారు. శుక్రవారం రోజున రాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లలో ఈ దొంగతనాలు జరిగినట్లు తెలిసింది. చిగురుమామిడి గ్రామానికి చెందిన పొన్నం కమలవ్వ, పెనుకుల సురేష్, నిలిగొండ సమ్మయ్య ఇండ్లలో చోరీలు జరిగినట్లు బాదితులు తెలిపారు. వేరే గ్రామానికి వెళ్ళినందున ఇళ్ళు తాళం వేశామని ఒకరు, ఇంటికి తాళం వేసి మరో ఇంట్లో నిద్రించినట్లు మరొకరు, హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం కరీంనగర్ కు వెళ్ళే క్రమంలో తాళం వేసి వెళ్ళామని వచ్చే చూసే సరికి తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న నగదు డబ్బులు, బంగారం, వెండి వస్తువులను దోచుకెళ్ళినట్లు బాదితులు తెలుపుతున్నారు. ఒకే రోజు మూడు ఇండ్లలో దొంగతనం జరగడంతో ప్రజలు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన బుర్ర సమ్మయ్య, చౌదరి ప్రశాంత్‌లకు చెందిన రెండు బైక్‌లు కూడా గత వారం కింద ఒకటి, శుక్రవారం రోజున మరో బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్ళినట్లు తెలిసింది. బాదితులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వేగంగా విచారణ జరుపుతున్నామని, బాధితుల ఫిర్యాదుల మేరకు క్లూస్ టీమ్ సహాయంతో దొంగతనం జరిగిన ఆధారాలు సేకరించే పనిలో ఉన్నామని ఎస్సై బండి రాజేష్ తెలిపారు. కచ్చితంగా దొంగలను పట్టుకొని తీరుతామని పోలీసులు అంటున్నారు.



# పల్లెల్లో పాలన ముగిసి ఏడాది !

## స్థానిక సమర తగాదా వేళ !

### పోరు బాటకే సై అంటున్న నేతలు ఇక వరుస

### ఎన్నికల సంబరాలు సమరంలో వర్గాల పోరు!

( పరకాల ప్రభాత వార్త )

పల్లెసీమల్లో పరిపాలన ముగిసి ఏడాది దాటింది. ప్రత్యేకాధికారుల పాలనలో ఏ ఒక్క సమస్యను పరిష్కరించుకోలేక పోయామని ప్రజలు, నేతలు వాపోతున్నారు. రేపో మాపో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందన్న ఆశ నిరీక్షణలో గ్రామీణ ప్రాంత నేతలు ఉత్కంఠతో ఉన్నారు. కులగణన ముగిసింది. ఆ సర్వే ఆధారంగా ఏ వర్గానికి ఎన్ని స్థానాలు రిజర్వేషన్ లు కేటాయించాలనే నిర్ణయం కూడా ఆయా పార్టీల అధిష్టాన వర్గాలు ఖరారు చేసినట్లు ప్రచారం. దాంతో ఆయా గ్రామాల్లోని జనాభాను బట్టి రిజర్వేషన్ తమ వర్గీయులకే వస్తుందని ఆశిస్తున్నారు. తొలుత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికకు నాగార మోగనున్న వేళ ఆసన్నమైంది. ఇక వరుసగా స్థానిక ఎన్నికల సంబరం కొనసాగనుంది. తర్వాత జడ్పీటీసీ, ఎంపిటిసి ల ఎన్నికలకు జాతర మొదలవుతుందని గ్రామీణ ప్రాంత ప్రజలు సంబరపడుతున్నారు. దాంతో ఇక పూర్తి స్థాయిలో పరిపాలన ప్రజలకందుబాటులోకి రానున్నది. తదనంతరం పురపాలక సంఘం ఎన్నిక జరగనుంది. కౌన్సిలర్ లు, చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని అధికార పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలో పార్టీ శ్రేణుల్ని ఎన్నికలకు సన్నద్ధమయ్యే చర్యలను పురమాయిస్తోంది. అలాగే ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కూడా సమర్థులైన నేతలకే పార్టీ అభ్యర్థిత్వం ఖరారు చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నాయి. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలు వర్గపోరు ఆధిపత్యం వహిస్తే ఇప్పటికే పరకాల సెగ్మెంట్ పరిధిలో నాలుగు వర్గాలకు చెందిన గ్రూపులు స్థానిక సమరంలో పాల్గొనడానికి తమ అధినాయకులను ప్రసన్నం చేసుకుంటున్నారు. కాగా అధిష్టాన నాయకత్వం పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తోంది. అయితే స్థానిక అధిష్టాన వర్గానికి రాష్ట్ర అధినాయకత్వానికి సమన్వయం కుదిరేనా? అనే దారిద్ర పరిస్థితి నెలకొందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏమైనప్పటికీ స్థానిక ఎన్నికలు ప్రధాన పార్టీలకు ఒక సవాల్ గా పరిణమించనున్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు

### తీవ్ర ట్రాఫిక్ సమస్య వాహనదారుల ఇబ్బంది

### ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్న వ్యాపారులు

( పరకాల ప్రభాత వార్త )



పరకాల బస్టాండ్ చౌరస్తా లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతుంది. ఆ ప్రాంతంలో వ్యాపారులు రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా తోపుడు బండ్లను ఏర్పాటు చేసి రోడ్డును ఆక్రమించారు. దీంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనదారులు, పాదాచార్యులు నిత్యం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న బండిని తీయాలని వ్యాపారులను ప్రశ్నిస్తే వాహనదారులపై భౌతిక దాడులకు దిగుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. దాదాపు 60 ఫీట్లు ఉన్న రోడ్డును వ్యాపారులు 30 ఫీట్లుగా మార్చి యథేచ్ఛగా వ్యాపారులను కొనసాగిస్తున్నారు. రోడ్డు ఇరుకు కారణంగా కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు, పాదాచారులకు ట్రాఫిక్ జాంతో పాటు తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రెండు వాహనాలు ఎదురుపడితే వెళ్లే పరిస్థితి లేదని వాపోతున్నారు. పోలీసులు రోడ్డుకు అడ్డంగా ఉన్న తోపుడు బండ్లను తొలగించాలని వ్యాపారులను హెచ్చరించిన పోలీసులను సైతం లెక్కచేయడం లేదని స్థానికులు చెబుతున్నారు.

## తెలంగాణలో కులగణన సర్వే దేశానికే ఆదర్శం

### సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం గౌడ్

పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే ఆదర్శం అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదో చారిత్రాత్మక ఘట్టమని ఈ కులగణన సర్వే దేశానికి ఆదర్శమని దేశ భవిష్యత్ కోసం భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. దేశంలో తొలిసారి తెలంగాణలో కులగణన చేసి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందన్నారు. దీంతో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీల జనాభా లెక్క తేలిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల కోసం ప్రణాళిక రూపొందించేందుకు కులగణన సర్వేతో సాధ్యపడుతుందన్నారు. బీసీలు రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి కులగణ సర్వే ఎంతో ఉపయోగపడనుందన్నారు. బీసీ కులగణన అనంతరం అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు రాజకీయపరంగా మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణ అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. దేశంలోనే బీసీ కులగణ చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ప్రభుత్వ సహాయ న్యాయవాదికి సన్మానం

పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )

పరకాల న్యాయస్థానంలో ప్రభుత్వ సహాయ న్యాయవాది( ఏ జి పి) గా నియమితులైన లక్కం శంకర్ ను మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆత్మకూర్ మండలం ఓగులాపూర్ సైలని బాబా దర్గాలో జరిగిన కార్యక్రమంలో పరకాల పట్టణ వక్స్ బోర్డ్ అధ్యక్షుడు మహమ్మద్ జలాలుద్దీన్, సయ్యద్ మైనుద్దీన్ లు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లక్కం శంకర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బాబా ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం జలాలుద్దీన్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న లక్కం శంకర్ కు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా అవకాశం కల్పించాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ కార్యకర్తగా, పరకాల మండలం ఉపాధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విధేయునుగా గుర్తింపు పొందారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పదేళ్లు పార్టీ మారకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. లక్కం శంకర్ కు ఏజీపీగా అవకాశం రావడం పట్ల ముస్లిం నేతలు హర్షం వ్యక్తం చేశారు. నిబద్ధత, విశ్వాసంతో ముందుకు సాగితే న్యాయవాద వృత్తిలో ఉన్నతస్థానానికి చేరవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హైమద్, ఫరీద్, రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ విజయం చారిత్రాత్మకం నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

పరకాల ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయం చారిత్రాత్మకమని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ బీజేపీ గెలుపుతో పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలోబీజేపీ శ్రేణులు బస్టాండ్ చౌరస్తాలో సంబురాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకుంటూ, టపాసులు పేలుస్తూ గెలుపు పై ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ కాళీ



ప్రసాద్ రావు మాట్లాడుతూ... అవినీతిపరులను ప్రజలు ఇంటికి సాగనంపుతారనడానికి ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో దేశం సుభిక్షంగా ఉందని, ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకున్నా రన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపి, సమర్థ పాలన కోసం బీజేపీని గెలిపించారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలోనూ అవినీతి, అసమర్థ పాలనతో ప్రజలను వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు సాగనంపడం ఖాయమని అన్నారు. తెలంగాణలోనూ బీజేపీ జెండా ఎగరడం తథ్యమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని విమర్శించారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని, వారిని అవమానిస్తోందని విమర్శించారు. బీసీల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోపరకాల రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ నడికూడ అధ్యక్షుడు ఎరుకల దివాకర్, జయంత్ లాల్, చందుపట్ల రాజేందరెడ్డి ,కొలనుపాక భద్రయ్య, వెజ్జికి పూర్ణ చారి, దగ్గు విజేందర్రావు, సిరంగి సతీష్ కుమార్ కుక్కల విజయ్ సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, సీనియర్ నాయకులు మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య,బండి రవి భాస్కరాచారి ,ఆకుల రాంబాబు ,రాజవీరు, రాజిరెడ్డి ,మహిళ నాయకురాలు వేలిశెట్టి శారద, ఆర్పి సంగీత ,మేకల కోమల ,పరకాల పట్టణ పరకాల రూరల్, నడికొండ మండల బూత్ అధ్యక్షుడు జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబు యాదవ్,రాజేందర్ రావు,దేవరాజ్, బాలాజీ మురళి,నర్సయ్య, రాంబాబు, సంపత్, సాంబయ్య, రాజయ్య, మహేందర్ రెడ్డి,ఎల్లస్వామి, శ్రీను, బిక్షపతి,వీరాస్వామి,చిట్టి బాబు, సదయ్య,మేకల రాజా వీరు సింగవేన రవీందర్ యాదవ్ గూగుల్ రాజిరెడ్డి రవీందర్ రెడ్డితిరుపతి రెడ్డి వజ్రంరాంప్రసాద్,సమ్మిరెడ్డి తిప్పారం సుధీర్,తక్కలపల్లి హరికృష్ణ, జవ్వజి రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10న కేయూ హెల్త్ సెంటర్‌లో హెల్త్‌క్యాంప్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

విశ్వవిద్యాలయ హెల్త్‌సెంటర్, కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా టీచర్ల అసోసియేషన్, అధ్వర్యంలో హన్మకొండ డాక్టర్ వాసవి హాస్పిటల్స్ సౌజన్యంతో విశ్వవిద్యాలయ హెల్త్ సెంటర్‌లో ఈనెల 10వ తేది ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటల మధ్య విమెన్ వేల్నెస్స్ అవేర్నెస్ ప్రోగ్రాం అండ్ హెల్త్ క్యాంపు" నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య ఎన్.ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. దీనికి సంబంధించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య సి.జే.శ్రీలత, ఆచార్య జే.కృష్ణవేణి, డాక్టర్ బి.రాధిక రాణితో కలిసి ఆవిష్కరించారు.



# తరలింపునకు కట్టుదిట్టమైన ప్రణాళిక

**- వేసవి నీటి సరఫరా కోసం సంసిద్ధం కావాలి**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





కట్టుదిట్టమైన ప్రణాళిక తయారు చేసి జిల్లా జనరల్ ఆసుపత్రిలోని ఓపి కాంప్లెక్స్, డయాలసిస్ యూనిట్‌లను ఎంసిహెచ్‌లోకి తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని ఎంసిహెచ్ ఆసుపత్రి, మండలంలోని బొంపల్లి పెద్దగుట్టలోని పంపింగ్ స్టేషన్‌లను లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో 57 కోట్లతో నూతన ఆసుపత్రి భవనం నిర్మించేందుకు గాను పాతపడిపోయిన ఆసుపత్రి కూల్చివేయాలని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని, పాత భవనంలో ఉన్న ఓపి కాంప్లెక్స్, డయాలసిస్ యూనిట్‌లను ఎంసిహెచ్ ఆసుపత్రిలోకి తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఎంసిహెచ్ ఆసుపత్రి పరిశీలించిన కలెక్టర్ ఎక్కడ ఓపి కాంప్లెక్స్, డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేసే అవకాశం ఉందో పరిశీలించి 3 రోజుల్లో తుది ప్రణాళిక తయారు చేయాలని, తరలింపు ప్రక్రియ చేపట్టి పాత భవనం కూల్చివేత పనులు ప్రారంభమయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బొంపల్లి పెద్దగుట్టలోని మిషన్ భగీరథ ఇంటర్మీడియట్ పంపింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆరు మండలాలు, పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు పంపింగ్ స్టేషన్ నుంచి త్రాగు నీరు సరఫరా జరుగుతుందని, రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా సజావుగా నీటి సరఫరా జరిగేలా చూడాలని, పంపింగ్ స్టేషన్లో ఏవైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఒ డాక్టర్ రవీందర్, డాక్టర్ వాసు దేవ రెడ్డి, ఈఈ మిషన్ భగీరథ పూర్ణ చందర్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అప్రహిత విజయాలతో దూసుకుపోతున్న బిజెపి

**- బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి - గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి శ్రేణుల సంబురాలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



దేశంలో అప్రహిత విజయాలతో బిజెపి దూసుకుపోతుందని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్రానికి జరిగిన శాసనసభ ఎన్నికలలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శనంలోని బిజెపి అత్యధిక సీట్లు సాధించి అధికారాన్ని కైవసం చేసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు గోదావరిఖని చౌరస్తాలో శనివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఢిల్లీలో అవినీతి పాలనకు అంతమొందించి ప్రజలు బిజెపికి పట్టం కట్టారని అన్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీరివాల్ లిక్కర్ కుంభకోణంతోపాటు అసమర్థ పాలనతో ప్రజలు విసుగుచేంది సమర్థ బిజెపి పాలనకు అధికారాన్ని ఇవ్వడం కార్యకర్తలలో ఉత్సాహం నింపిందని అన్నారు. ఏకంగా ఆప్ పార్టీ ముఖ్య నాయకులు కేజరివాల్‌తో సహా అనేక మంది మంత్రులు ఓటమి చెందడం ఎన్నికలలో ఆప్ పార్టీ పట్ల ప్రజలు ఎంత విసిగి పోయారో అర్థం అవుతుందని అన్నారు. ఒక వైపు ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ సున్నా ఫలితం రావడం ఆ పార్టీ దుస్థితి అర్థమవుతుందని అన్నారు. ఒకవైపు దేశ ప్రజలు బిజెపికి అధికారం అందిస్తుంటే నానాటికి కాంగ్రెస్ పార్టీని తిరస్కరిస్తున్నారని, ఇందుకు ఎన్నికల ఫలితాలే నిదర్శనమని, ఇప్పుడు, రాబోయే కాలంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా బిజెపికి మాత్రమే ఉందని, దీనికి ప్రధాని నరేంద్ర మోడీ లాంటి సమర్థవంతమైన నాయకుల పని తీరే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేరుగు హన్మంత్ గౌడ్, కోమల మహేష్, గాండ్ల ధర్మపురి, జక్కుల నరహరి, కోదూరి రమేష్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, కొండపర్తి సంజీవ్, బాణాల స్వామి, సిలివేరి అంజి, తడగొండ నర్సయ్య, రాకేష్, కుర్ర రాజేందర్, మేరుగు శ్రీనివాస్, అంరె రాజకుమార్, చిరంజీవి, పంగ రవి, అపర్ణ, పద్మ, శ్యామ్ పటేల్, పృథ్వీ యాదవ్, వీరేశం, రాజు, నరేష్ తదితరులున్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు

జూలపల్లి, ప్రభాతవార్త:

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించిన సందర్భంగా జూలపల్లి మండల బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకుని టపాసులు పేల్చి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీ కి ఇంతటి ఘనవిజయాన్ని అందించి నరేంద్రమోడీ నాయకత్వానికి మరింత బలాన్ని చేకూర్చిన ఢిల్లీ ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీకే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్ని సర్వేలు ప్రజల గుండెల్లో బిజెపినే ఉన్నదని,నరేంద్రమోడీ నాయకత్వన్నే ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుడిపాటి సంతోష్ రెడ్డి,గుమ్మడి శంకరయ్య, బూసారపు రవీందర్ గౌడ్,బొజ్జ సంపత్,ఆవుల రాజు,పెసరు మల్లేశం,బొజ్జ రమేష్,మోహన్ రెడ్డి, కూనిరాజుల అజయ్,దాడి లక్ష్మన్, వడ్లకొండ శ్రావణ్,నగునూరి లక్ష్మినారాయణ,చొప్పరి సంతోష్, గుంటి అశోక్,కత్తెర్ల వెంకటేష్, కొమ్ము మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఛలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

ఈ నెల 20న చేపట్టే ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని యైటింక్లయిన్‌కాలనీలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి.అశోక్ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఈ నెల 20న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వేలాది మందితో హైదరాబాద్ నగరంలో మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనుందని, అధిక సంఖ్యలో తరలి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రామగిరి మధునమ్మ, కాజీపేట రాజేశ్వరి, ఐరుగురాళ్ల లింగయ్య, గుడిసెల స్వామి, ఎస్.నాగరాజు, అక్కపాక రాయమల్లు, ఈ.ప్రకాష్, పెద్ద లింగయ్య, లక్ష్మి, రజిత, రాణి తదితరులున్నారు.




# పెద్దపల్లి వార్త



## రాష్ట్ర కౌన్సిల్‌ను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 23న గోదావరిఖని మార్కండేయకాలనీలోని రాజ్యలక్ష్మి గార్డెన్స్‌లో జరిగే ఎఐఎఫ్‌టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు కోరారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11, ఒసిపి 5, ఏరియా వర్క్‌షాప్, ఏరియా ఆసుపత్రిల్లో శనివారం గేట్ మీటింగ్‌లను నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక, కర్షక ఐక్యత సాధించి, కార్పొరేటీకరణ, కాంట్రాక్టీకరణ, దోపిడీలపై, కార్మికుల సమస్యలపై ఈ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, సంఘటిత, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రాయమల్లు, జి.రాములు, ఎం.రామస్వామి, బి.యాకన్న, టి.రత్నకుమార్, అరుణోదయ సంస్కృతి రాష్ట్ర నాయకులు పల్లె లింగయ్య, జనగాం చిన్నయ్య, సిహెచ్.యాకుబ్, పద్మ తదితరులున్నారు.

## ఖనిలో బిజెపి సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల గోదావరిఖనిలో బిజెపి శ్రేణులు సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. బిజెపి రామగుండం సీనియర్ నాయకులు మహావాది రామన్న ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద సంబురాలు చేపట్టారు. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుల్వ లక్ష్మి నర్సయ్య, బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి హాజరై స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల్లో బిజెపికి విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో తెలంగాణలో కూడా బిజెపి అధికారం రావడం ఖాయమని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డా నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపగోని నవీన్ గౌడ్, బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ శివరాం, సాగి కిషన్ రావు, సతీష్, గచ్చుకాయల శ్రావణ్, గాండ్ల స్వరూప, రామ్మోహన్, సంపత్, రాకేష్ గౌడ్, రాజు, మేడి రాజు, మేకల శివ తదితరులున్నారు.

## క్రికెట్ టోర్నీ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నియోజకవర్గం క్రికెట్ టోర్నీ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిథిగా ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు,పెద్దపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు, అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ హాజరై టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మెన్ అంగోతు రవి కుమార్, వైస్ చెర్మన్ సాయి కుమార్, సెక్రటరీ శ్రీకాంత్, కోల ప్రణీత్ గౌడ్, కర్ణాకర్, సాయి కుమార్, ట్రస్ట్ సభ్యులు, నాయకులు ధరణి రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పోతారంలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం పోతారంలో సింగిల్ విండో చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వకలాభరణం శ్రీనివాస్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది, కాగా ఈ టోర్నమెంట్ లో విన్నర్ గా నిలిచిన నూకపల్లి జట్టుకు 25 వేల నగదు, రన్నర్ గా మద్దుట్ల జట్టు లకు 12500 నగదు బహుమతుల తో పాటు ట్రోఫీలను ఎమ్మెల్సీ ఎల్, రమణ అందజేశారు, కార్యక్రమంలో నిర్వాహకులు సాగర రావు తో పాటు తాజా మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు, నూకపల్లి విండో అధ్యక్షులు మధుసూదన్ రావు, తాజా మాజీ సర్పంచు లు సుదర్శన్, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి,రవి వర్మ, రమేష్ నాయకులు మంద తిరుపతి, అరుణ్ రావు, తదితరులు పాల్గొన్నారు,

# తీన్మార్ మల్లన్న పై మల్యాల ఠాణా లో ఫిర్యాదు

మల్యాల, ప్రభాతవార్త



రెడ్డి కులం పై అనుచిత వ్యాఖ్యలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్న పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని శనివారం మల్యాల మండల రెడ్డి ఐక్య సంఘాల ఆధ్వర్యంలో మల్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, కులాలు మతాల పేరుతో చిచ్చు పెడుతున్న అతనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ఫిర్యాదు చేశారు, కార్యక్రమంలో మండల రెడ్డి ఐక్య సంఘం అధ్యక్షులు బద్దం రామ్ రెడ్డి, ఐక్యవేదిక నాయకులు నేరెళ్ల భూమారెడ్డి, శ్రవణ్ రెడ్డి, సతీష్ రెడ్డి, బాపు రెడ్డి, శ్రీరామ్ రెడ్డి ,నరసింహారెడ్డి, అనిల్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మల్యాల లో బిజెపి శ్రేణుల సంబరాలు

మల్యాల, ప్రభాతవార్త



జరిగిన ఎన్నికల్లో బిజెపి అత్యధిక మెజార్టీ తో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మల్యాల మండలం బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు, దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న ప్రధాని మోడీ వెంటనే ప్రజలు ఉన్నారని చెప్పడానికి ఢిల్లీ ఫలితాలే నిదర్శనం అన్నారు, ఈ సందర్భంగా అంగడి బజార్ వద్ద టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు, కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మల్లేశం జిల్లా ఉపాధ్యక్షులు వేణు నాయకులు వెంకటస్వామి, సంఘని రవి, రాజశేఖర్, రాములు, రాజ్ కుమార్, గంగాధర్, నాగరాజ్ , హర్ష వర్ధన్, వినోద్, మోనిక్, అనిల్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 9న బీసీ మేధావుల చర్చా వేదిక

ములుగు ఫిబ్రవరి 8:ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వాటికి చట్టబద్ధత కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తోటకూరి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. బీసీల జనాభా దమాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఈనెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు లక్డి కపుల్ అశోక హోట ల్ లో బీసీ మేధావుల చర్చా వేదికను నిర్వ హించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభసభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరవుతారని తెలిపారు.

# కళాశాల ప్రవేశాల కోసం లెక్చరర్ల ప్రచారం


చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం కళాశాల లెక్చరర్లు ప్రచార కార్యక్రమాన్ని ముందస్తుగా చేపట్టారు ఈ మేరకు2025 2026 సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రభుత్వ స్కూల్లో సందర్శించారు . చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో జడ్.పి.హెచ్.ఎస్ రాగంపేట , జెడ్పిహెచ్ఎస్ అర్నకొండ ,జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ చొప్పదండి , బాయ్స్ చొప్పదండి, వెదురుగట్ట తదితర పాఠశాలలను సందర్శించి విద్యార్థుల తో సమావేశమై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా విద్యార్థులకు తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని గ్రూపుల గురించి వసతుల గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.శరత్ బాబు , అధ్యాపకులు శరత్ చంద్ర ప్రకాష్, మనోహర్ స్వామి ,కొండయ్య ,ఐలయ్య భరణి ,సబితా రాణి ,అనిత శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, రాజమోళి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుంటి స్వరూపశ్యామ్ నియామకం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుంటి స్వరూప శ్యామ్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు ఈ మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకు ఈ నియామకం చేశారు రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామకం పత్రాన్ని అందజేశారు ఈ సందర్బంగా గుంటి స్వరూప శ్యామ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన శాసనసభ్యులు మెడిపెల్లి సత్యం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న కు కృతజ్ఞతలు తెలిపారు వాటి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు

# ఆరు గ్యారంటీలను అటుక్కెకించారు.?

బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు సొల్లేటిగణేష్ చారి ..

ప్రజా పాలనంటూ ప్రజలను పూర్తిగా మోసం చేసిన ప్రభుత్వం...

ప్రభుత్వానికి ప్రజలు తొందర్లో బుద్ది చెప్పుతారు..

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త** ప్రజా పాలనా..దగా పాలనా అంటూ ప్రభుత్వం పై మండి పడ్డారు బీఎస్పీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి.ప్రభుత్వ మోసపూరిత విధానాల పై పత్రిక ప్రకటనలో ప్రశ్నించారు.మోసపూరిత వాగ్దానాలతో గద్దెక్కిన ప్రభుత్వాన్నికి ప్రజలు బుద్ధి చెప్పుతారన్నారు.తుపాకి రాముడు మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారని ప్రకటనలో ప్రజలకు గుర్తు చేసారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఎప్పుడో అటుక్కెకాయన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా సంపూర్ణ అమలుకు నోచుకోలేదన్నారు.ప్రతి పక్ష పార్టీలు ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిల దీయడంలో విఫల మయ్యా యన్నారు. ప్రజలను మోసం చేయడంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ రెండు దొందూ దొందే అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పుతారని ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక పోరులో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బహుజన రాజ్యం కోసం అందరం ఏకం కావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.స్థానిక పోరులో బీఎస్పీ ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.నిరంతరం ప్రజలకు బీఎస్పీ పార్టీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# చొప్పదండి వార్త



# బీజేపీ పై ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనం.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే

..బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ



**చొప్పదండి ప్రభాతవార్త** డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో బీజేపీపై ప్రజలకున్న విశ్వాసం మరోసారి రుజువైందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి గారి డబుల్ ఇంజన్ నినాదంతో డిల్లీలో బిజెపి 27 సంవత్సరాల కల నెరవేరిందని, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి, రెండు దశాబ్దాల తర్వాత తొలిసారిగా దేశ రాజధానిలో బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చిందని, కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసిందని అర్థమోతుందన్నారు. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీని ఇచ్చారని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి, సుపరిపాలన చూసి డిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని ఈ సందర్భంగా డిల్లీ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రైతుల విజ్ఞప్తి మేరకు కెనాల్ నీరు విడుదల చేయించిన ఎమ్మెల్యే సత్యం

బోయినిపల్లి, ప్రభాతవార్త:



బోయినిపల్లి మండలంలోని జగ్గారావుపల్లి గ్రామ రైతుల పంట పొలాలకు వరదవెల్లి క్రాస్ రెగ్యులేటర్ నుండి వరద కాలువ లింక్ కెనాల్ ద్వారా నీళ్లు విడుదల చేయాలని చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కు విజ్ఞప్తి చేశారు. రైతుల విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి శనివారం ఎమ్మెల్యే సత్యం నీళ్లను విడుదల చేయించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దపీట వేస్తోందని అన్నారు. అనంతరం జగ్గారావుపల్లి గ్రామ రైతులు ఎమ్మెల్యే సత్యం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

రిమాండ్ కు తరలింపు

బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : పృథ్వీధర్ గౌడ్

బోయినిపల్లి, ప్రభాతవార్త: బోయినిపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామానికి వేములవాడ మండల పరిధిలో నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ఇంజన్, ట్రాక్టర్ ట్రాలీని స్వాధీనం చేసుకొని, డ్రైవర్ సుల్తాన్ ఈశ్వర్,ట్రాక్టర్ యజమాని మొగిలి సాయి అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి,శనివారం రిమాండ్ కు తరలించడం జరిగిందని బోయినిపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక,మట్టిని రవాణా చేసినట్లైతే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే వెంటనే చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం అధికారుల వేతనాల్లో భాగమైన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పిఆర్పి) వెంటనే చెల్లించాలని సింగరేణి అధికారుల సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పోనుగోటి శ్రీనివాస్, ఏరియా ప్రెసిడెంట్ బి.మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఇన్‌ఛార్జి జిఎం గోపాల్ సింగ్‌కు వారు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులకు జీతంలో భాగమైన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పిఆర్పి) 202223కు సంబంధించి కోల్ ఇండియాలో జూన్ 2024లో చెల్లించబడి నప్పటికీ సింగరేణిలో ఇప్పటి వరకు చెల్లించక పోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన చెల్లింపునకు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 25, 2024న అధికారుల సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో యాజ మాన్యం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ పెరుమల్ల శ్రీనివాస్, డాక్టర్ విష్ణు, సెక్రటరీ అంజయ్య, ట్రెజరర్ క్రాంతి, అన్ని డిపార్ట్‌మెంట్‌ల, గనుల ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## అంగన్వాడి కేంద్ర్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

-కేంద్రం పనితీరు బాగుంది

-ఐసిడిఎస్ సిడీపీఓ సౌందర్య

చందుర్తి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రం పనితీరు బాగుందని, కేంద్ర పరిధిలో లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్యలక్ష్మి సక్రమంగా అందుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య అన్నారు,చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రాన్ని శనివారం ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మండల సూపర్వైజర్ శంకరమ్మ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు, అంగన్వాడి సిబ్బంది సమయపాలన పాటించడం లేదంటూ ఒక పత్రికలో వార్త రావడంతో అధికారులు తనిఖీ చేశారు, అధికారులు లబ్ధిదారులు, గ్రామ ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేయడంతో అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా పనిచేస్తున్నప్పటికీ కావాలనే తప్పుడు ఆరోపణలు సృష్టించారని లబ్ధిదారులు గ్రామ ప్రజలు అధికారులకు తెలిపారు, తమకు పోషక పదార్థాలు అందడం లేదని తమ పేరిట తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదన్నారు, ఉద్దేశపూర్వకంగానే సక్రమంగా నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలపై తప్పుడు వార్తలు రాశారని లబ్ధిదారులు అధికారులకు తెలిపారు, అధికారుల తనిఖీల నేపథ్యంలో అన్ని సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

# టియుడబ్ల్యూజె హెచ్ 143 మహాసభను విజయవంతం చేయండి

**- ఈ నెల 9న వేములవాడలో మహాసభ**

**- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రభుత్వ విప్**

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజె హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీలు పిలుపునిచ్చారు. ఈ నెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కల్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించి ఆదివారం ఆహా హోటల్ మీటింగ్ హాల్‌లో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొలిపాక నర్సయ్య, పాశం భాస్కర్ రెడ్డి, కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ అజీం, కమలాకర్, షేక్ రియాజ్, దేవరాజు, దుర్గం పరశురాం, అబ్బగోని రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్ పాషా, కోడం గంగాధర్, ముషాహిద్, ఇమ్రాన్, షబ్బీర్, జునైద్, జబ్బర్, నాగరాజు, గంగాధర్, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల సంబురాలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో బిజెపి అత్యధికంగా సీట్లను కైవసం చేసుకొని ఘన విజయం సాధించడం పట్ల కొనరావుపేట మండల కేంద్రంలోని బిజెపి శ్రేణులు శనివారం సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

## పిఆర్‌పి చెల్లింపుల్లో తీవ్ర జాప్యం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి అధికారుల జీతాల్లో భాగమైన పిఆర్‌పి చెల్లింపు విషయంలో తీవ్రమైన జాప్యం జరుగుతుందని సింగరేణి కోల్ మైన్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆర్జీ 2 ఏరియా అధికారులు అన్నారు. సింగరేణిలో అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్యకు సింగరేణి కోల్ మైన్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా అధికారుల జీతాల్లో భాగమైన పిఆర్‌పి చెల్లింపులు వెంటనే చేపట్టాలని, కార్పొరేట్ స్ట్రక్చర్ మీటింగ్ హామీల అమలు చేయాలని, డెరెక్టర్ పదవుల భర్తీలో జాప్యం చేయవద్దని, సమస్యలు పరిష్కరించని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ పి.నరసింహులు, ఏరియా ప్రెసిడెంట్ ఎస్.మధుసూదన్, సెక్రటరీ చంద్రశేఖర్, నాయకులు నరేశ్, జనార్ధన్, రామకృష్ణ, సుగుణాకర్, నితిన్, సంజీవ్ తదితరులున్నారు.

## పదవీ విరమణ పొందిన మైనారిటీ వెల్ఫేర్ జాయింట్ డెరెక్టర్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ జాయింట్ 2డెరెక్టర్‌గా పని చేసి పదవీ విరమణ పొందిన గోదావరిఖని సప్తగిరి కాలనీకి చెందిన మొహమ్మద్ ఖాసీంను శనివారం ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా గౌసేపాక్ షీల్లా షరీఫ్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ఖాసీంకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ మాట్లాడుతూ విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురి మన్ననలను పొందారని, వారి శేష జీవితం నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీర్ జాకీర్ అలీ, జనరల్ సెక్రెటరీ షేక్ బాజీ, ఉపాధ్యక్షులు జానియాడ్స్, జాయింట్ సెక్రెటరీ హస్సన్ చిస్తి, జంజం మసీదు అధ్యక్షులు మహ్మద్ ఖాసీం, లీగల్ అడ్వైజర్ షాన్వాజ్, మున్వర్, ల్యాకత్ అలీ బేగ్, మీర్ ఫయాజ్, నయీమ్, షఫీ, బురాన్, ఫయాజ్ అలీ, తాజ్, జిషాన్, చోటు, నిషాంత్, ఖాదర్ అలీ, ఫుర్కాన్, టిప్పు సుల్తాన్, అన్వర్, గౌస్, షఫి తదితరులున్నారు.

## రైతులకు అందుబాటులో సరిపడా యూరియా నిల్వలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు, ప్రైవేటు ఎరువుల దుకాణాలలో కలుపుకొని 111 మెట్రిక్ టన్నుల యూరియా, 53టి కాంప్లెక్స్ 27 టన్నుల పొటాష్ 15టి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ కలదు.మండలంలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదు.ఇప్పటి వరకు మండలం మొత్తం 1634.9 టన్నుల యూరియా సరఫరా జరిగింది.ఇంకా 1340.1 టన్నుల యూరియా ఈ సీజన్ కి సరఫరా చేయడం జరుగుతుంది.కావున రైతులు ఆందోళన చెందనవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి తెలిపారు.వారి వెంట మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష,సీఈఓ గీసి సురేష్ ఉన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల గెలుపుపై బిజెపి సంబరాలు

ప్రభాత వార్త ఎలిగేడు:



ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 27 సంవత్సరాల అనంతరం భారీ మెజార్టీతో బిజెపి విజయం సాధించడం పై శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో బిజెపి నాయకులు సంబరాలు చేసి టపాకాయలు పేల్చి సీట్లను పంపిణీ చేశారు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బిజెపి ప్రభుత్వా తీరును ఢిల్లీ ప్రజలు గ్రహించి డబల్ ఇంజన్ సర్కారు అయితేనే అభివృద్ధి జరుగుతుందని బిజెపికి పట్టం కట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నారాయణస్వామి గాదె రంజిత్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ వేణుగోపాల్ రెడ్డి రాయపాక మనోహర్ అమరగొండ గంగయ్య లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో నేడు ఎమ్మెల్సీ కవిత, యల్.రమణల పర్యటన

బీర్పూర్ ప్రభాత వార్త:

బీర్పూర్ మండలంలో ఎమ్మెల్సీ కవిత, ఎల్. రమణ లు నేడు పర్యటించనున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలియజేశారు. ఫిబ్రవరి 9న ఆదివారం అనగా ఈరోజు సాయంత్రం 6:30 గంటలకు బీర్‌పూర్ గ్రామంలో లక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం కు హాజరు కానున్నారు అనంతరం 7:30 గంటలకు బీఆర్ఎస్వీ నాయకుడు జక్కుల వెంకట్ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించనున్నారని బీర్ పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు తెలియజేశారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో వరస చేరికలు

## పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సీతక్క

*కొత్తగూడ ఫిబ్రవరి 8 ప్రభాత వార్త*

మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కొత్తగూడ,గాంధీనగర్ కార్యకర్తలు యాదగిరి కిరణ్ కుమార్, సిద్దబోయిన కిషన్,సిద్దబోయిన నాగేశ్వరరావు, మల్లెల సురేష్, సిద్దబోయిన సురేష్ ,మల్లెల నరేష్ , మల్లెల చిట్టిబాబు, మల్లెల లక్ష్మీనారాయణ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి ములుగు పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు.టిఆర్ఎస్ పార్టీలో నాయకుల ఒంటెద్దు పోకడలు , క్రమశిక్షణ లేకుండా ఇష్ట రీతిలో వారి ప్రవర్తన తీరు ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా కార్యకర్తలను పట్టించుకోకపోవడం బిఆర్ఎస్ పార్టీ విధివిధానాలు మాకు నచ్చకపోవడంతో... పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి చిన్న కష్టం వచ్చినా మండల కమిటీ వెంటనే స్పందించి అట్టి కుటుంబాలకు అండగా ఉంటున్న తీరు కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇచ్చి కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న విధానం కాంగ్రెస్ పార్టీ యొక్క సంక్షేమ పథకాలు నిస్వార్ధంగా ప్రజల్లోకి చేరడం మండలంలో ఎన్నడూ లేని విధంగా ప్రధాన రహదారుల రోడ్లు, సీసీ రోడ్లు కల్వర్టులు వలు అభివృద్ధి పనులు చేస్తున్న తీరు ప్రజల మనసులో చెదరని ముద్రల గుర్తుండిపోతాయని, సీతక్క నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం మా అదృష్టమని కార్యకర్తలు అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,జిల్లా ఉపాధ్యక్షులు వీరనేని వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, కంగాల నాగేశ్వరరావు మండల నాయకులు సిద్దబోయిన లక్ష్మీనారా

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

*గంగారం ఫిబ్రవరి 08(ప్రభాతవా ర్త*

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం కై ఈరోజు గంగారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర నాయకుడు బూర్క వెంకటయ్య పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సమ్మక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, గృహజ్యోతి, గృహలక్ష్మి, రైతురుణమాఫీ తదితర సంక్షేమ పథకాలను పేద ప్రజలకు వర్తింపచేయాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న నేటి వరకు అమలు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంగా భావిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని వెంటనే నిలిపివేసి సంక్షేమ పథకాల అమలు కోసం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఇడంపాక శ్రీశైలం,లక్ష్మయ్య, కాంతారావు, జజ్జరి సమ్మయ్య, వీరస్వామి, రవికుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

*కొత్తగూడ ఫిబ్రవరి 8 ప్రభాత వార్త*

మండలం లోని కర్లాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు



కోరం సతీష్ తల్లి కోరం ఉప్పమ్మ ఇటీవల మృతి చెందగా శనివారం నిర్వహించిన ఆమె దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్యతో పాటు పార్టీ నాయకులు ఉప్పమ్మ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయినేని ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చొప్పరి కుమార్, యాదగిరి కిరణ్ , సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కేదాసు ప్రసాద్ పాల్గొన్నారు.

## కొత్తగూడలో బీజేపీ సంబరాలు

*కొత్తగూడ ఫిబ్రవరి 8 ప్రభాత వార్త*

దేశ రాజధాని ఢిల్లీ లో భారతీయ జనతా పార్టీ దాదాపు 50 శాసనసభ స్థానాలను గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా శనివారం మండల అధ్యక్షులు యాదగిరి మురళి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి,స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడనవీన్ నాయక్,



బీజేపీ జిల్లా నాయకుడు గుగులోత్ స్వామి నాయక్ మాట్లాడుతూ అక్షరాస్యత అధికంగా గలిగిన ఢిల్లీ ప్రజలు భాజపాను ఆదరించడం చూస్తుంటే దేశ ప్రజలలో కూడా మార్పు మొదలైందని, అదేవిధంగా కాంగ్రెస్ జీరో స్థానాలకు పరిమితం కావడం చూస్తుంటే రానున్న ఎన్నికలు అన్నింటిలో కూడా బిజెపి విజయకేతనం ఎగురవేయడం తథ్యమని అన్నారు. అదేవిధంగా వచ్చే తెలంగాణ ఎన్నికలలో కూడా భాజపా అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి మధు, కోశాధికారి తుపాకుల పరుశురాం, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం బిక్షపతి, మండల అధ్యక్షుడు మామిడి యాకయ్య, సీనియర్ నాయకుడు బానోత్ హరిలాల్, బూత్ అధ్యక్షులు పిన్నింటి రవీందర్, వాసు, బాధవత్. అనిల్, మద్దెల సారయ్య,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తండాల్లో గుడుంబా దాడులు

*గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*



మండలంలోని ఎర్రకుంటతండా, సురేష్‌నగర్‌తండాల్లో శనివారం పోలీస్, ఎక్సైజ్‌శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 10 లీటర్ల గుడుంబా, 30కిలోల బెల్లం, 2 కిలోల పటిక పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఈమేరకు ఎర్రకుంటతండాకు చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం తండావాసులను సమావేశ పరచి గుడుంబా వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ దాడుల్లో గూడూరు సిఐ జి సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరిలతో పాటు పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు

*గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు భూక్య మంగీలాల్‌నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్ కాంగ్రెస్‌లో చేరిన మంగీలాల్‌నాయక్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంగీలాల్ మాట్లాడుతూ తనతో పాటు మరో 50 మంది కూడా స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ప్రజా వ్యతిరేక దోపిడి వర్గాల బడ్జెట్: ఎం సి పి ఐ (యు)

*ఫిబ్రవరి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక దోపిడి వర్గాల అనుకూల బడ్జెట్ను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ జాతీయ కమిటీల పిలుపుమేరకు శనివారం ఎంసీపీఐ (యు), ఆర్.ఎం.పి.ఐ కమిటీల ఆధ్వర్యంలో హనుమకొండ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎం సి పి ఐ (యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం కేంద్ర బడ్జెట్ను సంపన్న వర్గాల కోసమే ప్రవేశ పెట్టింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి చేయడంలో ఏమాత్రం నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించకుండా మొదటి నుంచి విభజించు, పాలించు అనే విధంగా కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పూర్తిగా సహకరించకుండా విస్మరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ ఇబ్బంది పెడుతుందన్నారు. పేద మధ్యతరగతి సామాజిక వర్గాలకు వ్యతిరేకంగా విద్యా వైద్యము కనీస అవసరాలను తీర్చే విధంగా కేంద్ర బడ్జెట్ లేదన్నారు.

## విద్యార్థుల అస్వస్థతపై ఎమ్మెల్యే సీరియస్

### గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

*గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల విద్యాలయంలో ఈనెల 7న పలువురు విద్యార్థులు వాంతులు విరేచనాలతో అస్వస్థతకు గురైన సంఘటనపై మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సీరియస్‌గా స్పందించారు. ఈమేరకు శనివారం దామరవంచ గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గురుకులం ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకున్నా సహించేది లేదని చెప్పారు. శుక్రవారం నాటి సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎస్‌ఎస్‌సి పరీక్షలు దగ్గరపడుతున్నందున విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్ చొప్పున ఉంచి వారిని పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వారికి పౌష్టికాహారం అందించాలని అన్నారు. విద్యార్థులతో కూడా మాట్లాడిన ఎమ్మెల్యే గురుకులంలో వారికి అందిస్తున్న సేవల గురించి, ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

**సందర్శించిన డిఎంహెచ్ఓ...**

దామరవంచ గురుకులాన్ని మహబూబాబాద్ డిఎంహెచ్ఓ మురళీధర్ కూడా శనివారం సందర్శించారు. గురుకులంలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన నేపథ్యంలో శనివారం కూడా ఆ ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈనెల గూడూరు సిహెచ్‌సిలో చికిత్స పొందిన నలుగురు విద్యార్థులు శనివారం ఉదయం తిరిగి గురుకులానికి రాగా అందులో ఒక విద్యార్థి ఇంకా పూర్తిగా కోలుకోలేదని గుర్తించిన వైద్యులు అదేరోజు తిరిగి సిహెచ్‌సికి తరలించారు. ఆయన వెంట ప్రోగ్రాం అధికారులు సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, ఎస్‌యుఓ రామకృష్ణ, ఆర్‌సిఓ హరిసింగ్ ఉన్నారు.



# డిల్లీలో గెలుపు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



డిల్లి అసెంబ్లి ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించటంతో గొల్లపల్లి మండలం లో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా గొల్లపల్లి మండలంలోని వెనుగు మట్ల, ఇస్రాజ్పల్లి గ్రామాలలో బిజెపి శ్రేణులు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఢిల్లీ గడ్డ బిజెపి అడ్డ అంటూ నినాదాలు చేశారు 26 సంవత్సరాల తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో గెలుపు పట్ల శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పరిపాలన విధానం, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని అవినీతికి పాల్పడిన నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు ఏలేటి లింగారెడ్డి, మండల నాయకులు భత్తుల శ్రీనివాస్, బైరం నారాయణ, రాజయ్య, సురేష్, సత్యం, రవి, కొమురయ్య యాదవ్, ఆదిరెడ్డి సాగర్, కొప్పుల సాగర్, సామ అనంత రెడ్డి, నేరెళ్ల లక్ష్మి నారాయణ, వోడ్నాల అనిల్ కుమార్, జంగిలి నరసయ్య, గాజంగి శ్రీనివాస్, వొడ్నాల రాజేశం, పాదం కొమురయ్య, పప్పుల వెంకటేష్, బొల్లం శ్రీధర్, తూకుంట్ల మహేందర్, సుమన్ సహ పలురు బీజేపీ శ్రేణులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మపురి వార్త

## పేద యువకుడి వైద్యానికి హెల్పింగ్ హాండ్స్ సాయం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం గోవిందు పల్లె గ్రామానికి చెందిన అంగలి మనోజ్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతుండగా నేరెళ్ల, గోవిందుపల్లె గ్రామాలకు చెందిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రూ. 7500 సాయం అందించారు. మనోజ్ కొంత కాలం క్రితం తల్లిదండ్రులను కోల్పోవడంతో పాటు కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తన వద్దకు వెళ్లి ఇట్టి సాయం అందించారు.

## ధర్మపురిలో బిజెపి నాయకుల సంబరాలు

ధర్మపురి ప్రభాతవార్త:



దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడంతో స్థానిక బిజెపి నాయకులు శనివారం టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. బిజెపి నాయకులు స్థానికంగా పలు కూడళ్ళ వద్ద టపాకాయలు పేల్చుతూ, స్వీట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ , కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పారని, బిజెపి పార్టీని గెలిపించడంలో ఢిల్లీ ప్రజలు సరైన నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, నలుమాసు వైకుంఠం, పిల్లి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, బందారు లక్ష్మణ్, బెజ్జారపు లవన్, స్తంభంకాడి శ్యాం, నరెడ్ల శంకర్, సత్యనారాయణ ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి లో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. శనివారం నుండి సోమవారం వరకు స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలలో సోమవారం రోజున స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అలాగే భక్తులకు అన్నప్రసాదం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఏటా మాఘశుద్ధ పౌర్ణమి రోజున లక్ష్మీనరసింహస్వామి వారి యొక్క కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని లోక కళ్యాణార్థం నిర్వహించే కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తాండ్ర గోవిందరావు, భూమక్క ల జ్ఞాపకార్థం తాండ్ర సోమేశ్వరరావు సువర్ణాదేవి దంపతులు ఆలయ నిర్మాణానికి 4 లక్షల రూపాయలు అందజేశారు వారికి స్వామివారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా కలగాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## పేద యువతి వివాహానికి రూ. 16 వేలు సాయం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన ఓ నిరుపేద యువతి వివాహానికి అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రూ. 16 వేలు ఆర్థిక సాయం అందించారు. జైన గ్రామానికి చెందిన కరాజుల సౌజన్య అనే యువతి వివాహం శనివారం ఓ యువకుడితో జరిపించారు. సౌజన్య తండ్రి గతంలో మరణించగా తల్లి భాగ్య ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. దాంతో సదరు యువతి వివాహం కోసం స్థానిక బిఆర్ఎస్ నాయకులు కలిసి రూ. 16 వేలు సాయం అందించారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి ప్రభాతవార్త:



భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని శనివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో దేవాలయంలో భక్తుల రద్దీ కనిపించింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి చేరుకున్న భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారితోపాటు అనుబంధ ఆలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## హక్కులను కాలరాసిందే ఐఎన్టియుసి

ఎల్లప్పుడూ కార్మికుల వెన్నంటే టిబిజికెఎస్

టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో అనేక కార్మిక హక్కులను కాలరాసిందే ఐఎన్టియుసి అని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య అన్నారు. టిబిజికెఎస్‌పై, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డిపై ఐఎన్టియుసి నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిరచారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని టిబిజికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల పక్షాన పోరాడే సంఘం టిబిజికెఎస్ మాత్రమేనని, టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా అనేక హక్కులను సాధించిందని అన్నారు. దొంగే దొంగ అన్నట్టుగా తాము సాధించిన హక్కులను కాపాడలేక యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పెద్దపల్లి జిల్లాకు వచ్చిన సందర్భంగా కార్మికుల సమస్యలపై ప్రస్తావన తీసుకొస్తే దానికి జనక్ ప్రసాద్ కవితపై అర్థం పర్థం లేని ఆరోపణలు చేశారని అన్నారు. కార్మిక సమస్యలను పట్టించుకోకుండా పక్కదారి పట్టిస్తూ వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న ఐఎన్టియుసి నాయకులు పద్ధతి వెంటనే మారుకోవాలని అన్నారు. యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన కార్యక్రమంలో టిబిజికెస్ నాయకులు జావిద్ పాషా, చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాస్ రావు, చెల్కలపల్లి శ్రీనివాస్, కొండ్ర అంజయ్య, వాసర్ల జోసెఫ్, గోపి, బొగ్గుల సాయి, మీసరాజు, వెంకట స్వామి, నరేష్, ఐలయ్య, భాస్కర్, పోషం తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలం లోని పలు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు అందులో భాగంగా గుళ్ళకోట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గొల్ల మల్లయ్య, ,బుసారపు గోపయ్య, బూసారపు లక్ష్మి, అలాగే ప్రమాద శాత్తూ బావిలో పడి మంత్రి వేదాన్ష్ మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శై లెందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నేతలు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## న్యాయం కోసం సుప్రీంకోర్టుకు సైకిల్ యాత్ర

ఓదెల ప్రభాతవార్త:




న్యాయం కోసం సుప్రీంకోర్టుకు సైకిల్ యాత్రగా బయలుదేరిన వ్యక్తి శనివారం ఓదెల మండలం గుంపుల గ్రామానికి చేరుకున్న వ్యక్తిని స్థానికులు అతనిని ఆపి ఎక్కడ నుంచి వస్తున్నావ్ ఎందుకు చేస్తున్నావు సైకిల్ యాత్ర అని అడగగా తన పేరు చంద్ర రెడ్డి గ్రామం రఘునాథపల్లి మండలం జఫర్గఢ్ జిల్లా జనగామ నుంచి వస్తున్నట్లు తెలుపుతూ గత సర్పంచి ఎన్నికలలో నాకు అన్యాయం జరిగిందని ఎక్కడ న్యాయం జరగకపోవడంతో సుప్రీం కోర్టుకు సైకిల్ యాత్ర తో బయలుదేరినట్లు సైకియాత్ర చేస్తున్న చంద్రారెడ్డి తెలిపారు

# మరింత మెరుగ్గా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ

**-ఈ నెల 10న నులి పురుగుల మాత్రలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మరింత మెరుగ్గా జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడీ కేంద్రాల పనితీరు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనేమియా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్‌వైజర్‌లను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలలో నులిపురుగుల దినోత్సవం దృష్ట్యా ఫిబ్రవరి 10న పూర్తిస్థాయిలో పిల్లలందరికీ మాత్రలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పాలు, గుడ్లు, పల్స్, ఇతర పౌష్టికాహార సరఫరాలో ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లు వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సూపర్వైజర్ తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్‌గా మానిటర్ చేస్తూ అవసరమైన పౌష్టికాహారం సెంటర్‌కు అందుతుందా, గర్భిణీ మహిళలకు, బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా జరుగుతుందా వివరాలు తెలుసుకోవాలని, ప్రతి సోమవారం దీనిపై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా, ఫ్యాన్, ట్లెట్లు, విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టేందుకు సంబంధిత విద్యుత్ శాఖ కు నిధులు విడుదల చేశామని, ఈ పనులు సజావుగా జరిగేలా అంగన్ వాడి సిబ్బంది సహకరించాలని, ఫిబ్రవరి చివరి నాటికి ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా సంబంధించి ప్రస్తుత స్థితిగతులపై సంపూర్ణ నివేదికను అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలలో సొంత భవనాలు, అద్దె భవనాల్లో వైట్ వాష్, పేయింటింగ్ చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. సామ్, మాల్ న్యూట్రిషన్ సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని, ఎంత ఎక్కువ మంది నీ గుర్తిస్తే అంత మంచిదని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారో లేదా, ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశం పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, అంగన్‌వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా పరీక్షించాలని, పిల్లలకు యూనిఫామ్ సరిగ్గా ఉండాలని, ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఉన్న అంగన్‌వాడి కేంద్రాల సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించాలని, అనవసరమైన ధర్నాలకు ఆస్కారం ఇవ్వవద్దని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100శాతం మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అంగన్‌వాడి కేంద్రాలలో గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలం స్ఫూర్తి బస్ యాత్రను సందర్శించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

శనివారం రోజున పట్టణంలోని ప్రభుత్వ ఓల్డ్ పాఠశాలలో ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన కలం స్ఫూర్తి బస్సు యాత్రను సందర్శించి ల్యాబ్ పరికరాలను పరిశీలించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి యాత్ర భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఈ యాత్ర సందర్శించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. యువ పారిశ్రామికవేత్త మధులాష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను అందించేందుకు నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ గారికి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలం స్ఫూర్తి యాత్రలో భాగంగా ఈరోజు మన జగిత్యాల జిల్లాకు రావడం జరిగిందని. ఇందులోని ల్యాబ్ అంత పరిశీలించడం జరిగిందని అన్నారు. నూతన సదుపాయలతో కూడిన ల్యాబ్ అని ఇందులో త్రీడీ ప్రింటింగ్ ఓవర్ బోర్డ్స్ , అర్బన్ రియాల్టీ , మార్చువల్ రియాల్టీ వంటి ఆధునిక పరికరాలతో ఉందని అన్నారు. అనంతరం నిర్వాహకుల బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు మామూలుగా మొబైల్ ఫోన్ లో గాని చూడడం జరుగుతుంది. కానీ రియాల్టీగ చూడాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకుందని అన్నారు.



పిల్లల్లో అందరూ చూసి మీరు కూడా నైపుణ్యాలు నేర్చుకొని కొత్త కొత్త టెక్నాలజీ పెంపొందించడానికి అవసరం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధను, జిల్లా విద్యాధికారి రామ్, ఎమ్మార్వో , ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణంలో రెండేళ్లుగా నిర్లక్ష్యం

**కొనరావుపేట, ప్రభాతవార్త.**

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా వ్యవస్థ కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పెంటివాగుపై చేపట్టిన పై వంతెన నిర్మాణ పనులు రెండేళ్లుగా సాగుతూనే ఉన్నాయి. రెండు అడుగులు ముందుకు... మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారాయి. గుత్తేదారు స్లాబ్ వరకు పనులు చేపట్టి ఆపేశారు. సకాలంలో చేయకపోతే వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోయి మళ్లీ తిప్పలు తప్పవు. కొనరావుపేట మండలం కొండాపూర్-వెంకట్రావుపేట గ్రామాల మధ్య పెంటి వాగు మూడేళ్ల క్రితం భారీగా కురిసిన వర్షాల కారణంగా వరద తాకిడికి పైపులైను పూర్తిగాకోతకు గురైంది. ప్రభుత్వం సమస్య శాశ్వత పరిష్కారానికి మూడేళ్ల క్రితం పంచాయతీ రాజ్ శాఖ నిధులు రూ.5కోట్లు మంజూరు చేసింది. కొండాపూర్-వెంకట్రావుపేట పెంటి వారుపై నిలిచిన పై వంతెన పనులు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి గుత్తేదారు



ప్రారంభం చేశారు. ఈ లోగా వర్షాకాలం ప్రారంతభం కావడంతో పనుల ప్రారంభంలో జాప్యం నెలకొంది. గత ఏడాది గుత్తేదారు పనులు చేపట్టగా, వంతెన నిర్మాణానికి ఫిల్లర్లు వేశారు. ఈ ఏడాది వర్షాకాలం ముగిసే సమయానికి స్లాబ్ వరకు పనులు చేసి నిలిపివేశారు. మరో అయిదారు నెలలో ్ల వర్షాకాలం ప్రారంభం కానుండటంతో వంతెన నిర్మాణం అసంపూర్తిగా నిలిస్తే వాహనదారులు, రైతుల రాకపోకలకు అంతరాయం ఏర్పడనుంది.



## సకాలంలో పనుల పూర్తికి చర్యలు

**- పంచాయతీరాజ్ డిఇ పవన్ కుమార్**

పై వంతెన పనులకు సంబంధించిన రికార్డులు చేసి ప్రభుత్వానికి పంపించా. గుత్తేదారు జిల్లాలో పలు చోట్ల పనులు చేస్తుండటంతో బిల్లులు పెద్ద మొత్తంలో బకాయి ఉన్నాయి. దీంతో పనుల్లో కొంత జాప్యం నెలకొంది. త్వరగా పనులు చేపట్టాలని గుత్తేదారుకు ఆదేశాలు జారీ చేసి, సకాలంలో పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటాం.

# పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- చిన్న బోనాల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ తనిఖీ చేసిన కలెక్టర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహం ఆవరణను పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూంకు వెళ్లి సరుకుల నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులు చదువుతుండగా, వెళ్లి పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తి అయిందని ప్రిన్సిపాల్ ను ఆరా తీశారు. ఇప్పటికే పూర్తి అయిందని, ప్రస్తుతం రివిజన్ చేయిస్తున్నామని కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ థెరిసా తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపేలా సిద్ధం చేయాలని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో కరీంనగర్ కలెక్టర్

**-పమేలా సత్పతి**

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం కుటుంబ సమేతంగా కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించి, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొటోకాల్ ఎఈఓ జి.అశోక్, పర్యవేక్షకులు శ్రీకాంత్ చారి, ఆలయ ఇన్‌స్పెక్టర్ నూగురి నరేందర్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# హెలికాప్టర్ ద్వారా భూ సర్వే

**-జగిత్యాల పట్టణంలో హెలికాప్టర్ చక్కర్లు**

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా లో శనివారం హెలికాప్టర్ ద్వారా భూ సర్వే ప్రారంభించారు పట్టణంలో గాల్లో హెలికాప్టర్ చెక్కర్లు కొడుతుంటే ప్రజలు ఆసక్తిగా చూసారు. హెలికాప్టర్ కింది నుంచి వెళ్లడంతో పిల్లలు కేరింతలు కొడుతుండడంతో పెద్దలు ఆసక్తిగా చూసారు., హెలికాప్టర్ భారీ శబ్దంతో జిల్లా జగిత్యాల పట్టణ పరిసరాల్లోనే చక్కర్లు కొట్టింది పట్టణంలో భూముల వివరాలు, భవనాల సంఖ్య, ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ఉండాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 20 మున్సిపాలిటీ లు ఎంపిక చేయగా అందులో పైలెట్ ప్రాజెక్టు కింద జగిత్యాల ఎంపికైంది, ఈ నేపథ్యంలో అధికారులు హెలికాప్టర్ ద్వారా పూర్తి సర్వే చేసి నక్ష రూపొందించి బోర్డర్లు గుర్తించనున్నారు..

